నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం 06, ఫిబ్రవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



### ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



2 లో..

### భరోసా' కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్




2 లో..

# భవిష్యత్ అవసరాల దృష్ట్యా

# ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం పనులు చేపట్టాలి

**వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల**





2 లో..

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని మంచి ప్రభుత్వ వైద్యశాల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, కళాశాల స్థలం, వసతుల కల్పన లను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి, వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు.

## ఆరోగ్య కేంద్రం లో అపరిశుభ్రత

-మతాశిశు దావాఖానలో లోపించిన పారిశుధ్యం
-శానిటేషన్ కి లక్షలు వేచ్చిస్తున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏజన్సీ
-వైద్యం కోసం వచ్చేవారికి హాస్పిటల్ ఆవరణలో మందు బాటిళ్లు, చెత్తా దర్శనం



6 లో..

## డివి నే ఇల్లందు మున్సిపల్ చైర్మన్

- వీగిపోయిన అవిశ్వాస పరీక్ష
- సమావేశానికి  కోరం పూర్తి కాకపోవడంతో  వీగిపోయిందని ప్రకటించిన ఆర్డిఓ
-తన భర్తను ఎమ్మెల్యే కోరం అపహరించాడని 3వ వార్డు కౌన్సిలర్ భార్య ఆరోపణ
- ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు రావడంతో   ఉద్రిక్త  వాతావరణం
- పార్టీ ఆదేశాల మేరకే సమావేశానికి హాజరు కాలేదన్నా  సిపిఐ కౌన్సిలర్ రవీందర్



6 లో..

### ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీలు

-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



2 లో..

### ప్రతి ఫిర్యాదును  క్షేత్రస్థాయిలో విచారణ జరిపిస్తాం

గ్రీవేన్స్ లో బాధితులకు భరోసా కల్పించిన పోలీస్ కమిషనర్  : సి పి సునీల్ దత్



2 లో..

## వివిధ గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు







నలుగురు పై కేసు నమోదు 8 లీటర్ల సారాయి స్వాధీనం
దాడుల్లో దాదాపు 200 పానకం ధ్వంసం

2 లో..

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** స్థానిక ఎక్సైజ్ సర్కిల్ లో అధికారులు విస్తృతంగా దాడులు చేశారు. నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ కుమ్మరి పోశెట్టి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

# ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం,(సూర్య బ్యూరో): ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులు సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో "గ్రీవెన్స్ డే"లో పలు సమస్యలకు సంబంధించి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కార స్వభావం కలిగిన భూ సమస్యలను జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కారించారు. ముదిగొండ మండలం ఖానాపురం గ్రామంకు చెందిన జాలాది శ్రీను తనకు, సర్వేనెం.11/7లో విస్తీర్ణం 0%--%30 కుంటలు మిస్సింగ్ సర్వేనెం. వున్నందున దరఖాస్తు చేయగా, దరఖాస్తు దారుడ ఇపిపిబి పొందియున్నందున దరఖాస్తును సోమవారం నాడు ఆమోదించి, తక్షణ పరిష్కారం గావించన్కెనది. ఖమ్మం నగరంకు మామిళ్ళగూడెంకు చెందిన ఓగిరాల వెంకటసుబ్బారావు తనకు కల్లూరు మండలం, ముచ్చవరం రెవెన్యూ గ్రామ పంచాయితీ విశ్వనాధపురంలో సర్వేనెం.291/ఇ/1, 292/ఈ/1 నందు రెండు ఎకరముల వ్యవసాయ భూమికలదని, పడమర వైపున ఉన్నటువంటి డొంకమార్గం ఆక్రమణకు గురయినదని, అట్టి డొంకను సర్వే చేయించి ఆక్రమణలను తొలగించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏడిని ఆదేశించారు. వేంసూరు మండలం వేంసూరు గ్రామ రెవెన్యూలో సర్వేనెం.271/అ/ఆ/1/2 నందు 0%--%1850 కుంటల భూమి కలదని అట్టి భూమి ప్రక్కనుండి జాతీయ రహదారి వెళ్తున్నదని, ఆ క్రమంలో తన భూమిని 0%--%1550 కుంటలుగా తగ్గించినారని అట్టి విస్తీర్ణంను తిరిగి నమోదు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును వేంసూరు తహశీల్దారును తగు చర్య నిమిత్తం ఆదేశించినారు. ఖమ్మం నగరం 1వ డివిజన్ కైకొండాయిగూడెంకు చెందిన నిమ్మరబోయిన రాములమ్మ తన భర్త 2019లో చనిపోయినాడని తాను వితంతు పింఛను కొరకు దరఖాస్తు చేయడం జరిగినదని, ఇప్పటి వరకు తనకు పింఛను మంజూరు కాలేదని వితంతు పింఛను మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును, తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. కూసుమంచి మండలం జుజ్జుల్‌రావుపేట గ్రామంకు చెందిన దాట్ల నాగేశ్వరరావు తాను మదిగ కులమునకు చెందిన వికలాంగుడనని, తాను చెప్పుల షాపు కొరకు 2021 సంవత్సరంలో ఎస్సీ కార్పోరేషన్‌లో లోన్‌కు దరఖాస్తు సమర్పించడం జరిగినదని అట్టి లోన్‌ను మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును, చింతకాని మండలం తిమ్మినేనిపాలెంకు చెందిన కొమ్ముర‌వి తాను దళితబంధు పథకం క్రింద మొదటి విడతగా గేదల యూనిట్‌ను ఎంచుకోవడం జరిగినదని మంజూరు అయినవని, రెండవ విడతగా గొర్రెల యూనిట్‌ను ఎంచుకోవడం జరిగినదని అది ఇంత వరకు అందలేదని తనకు రెండవ విడతగా గొర్రెలను మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఈడి ఎస్సీ కార్పోరేషన్‌ను ఆదేశించినారు. ఖమ్మం నగరం 20 వ డివిజన్‌కు చెందిన పగిడిపల్లి నాగేశ్వరరావు తాను రజకుడినని తనకు ఉచితంగా ఇచ్చిన విద్యుత్ మీటర్‌ను ఆకారణంగా తొలగించడం జరిగినదని, అట్టి విద్యుత్ మిటరును పునరుద్ధరింప చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్త విద్యుత్ శాఖ ఎస్.ఇకి సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి.గణేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు

నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ లో శంకరగిరితండా, బికారితండా, మంగలితండా,భగవత్వీడు తండా గ్రామాలలో సోమవారం దాడులు చేశారు.పలు చోట్ల అక్రమంగా సారా తయారీ చేస్తుండుగా...మరి కొంత మంది సారా కాచేందుకు బెల్లం పానకం ను సిద్ధం చేశారు.దాడులలో దాదాపు 200 లీటర్ల పానకం ను ధ్వంసం చేశారు. 8 లీటర్ల సారాయి ని స్వాధీనం చేసుకున్నారు. నలుగురు పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు...ఎక్కడైనా సారా -విక్రయించినా. తయారు చేసిన సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు ఎంతటి వారెనా సహించేది లేదని హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎస్సై రాధాకృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీలు



ఖమ్మం, (సూర్య బ్యూరో)పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో సోమవారం నుండి పారదర్శకంగా ఇవిఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీలు (ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ వద్ద ఇవిఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఇవిఎం ల సిద్ధం కొరకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాకు వచ్చిన 3794 బ్యాలెట్ యూనిట్లు,1920 కంట్రోల యూనిట్లు, 2263 వి.వి. ప్యాట్ యంత్రాల పనితీరు పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఇవిఎం ల ఎఫ్.ఎల్.సి. పై మూడు రోజుల క్రితమే అన్ని రాజకీయ పక్షాలకు సమాచారం అందించామని తెలిపారు. సోమవారం నుండి, ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 7.00 గంటల వరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా ప్రక్రియ చేపట్టబడునని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఖమ్మం, కల్లూరు ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, తహాశీల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్‌పి. విద్యాసాగర్, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధులు పున్నయ్య, ఆర్. ప్రకాష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పువ్వళ్ల దుర్గాప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఫ్రాన్సిస్ , టిడిపి పార్టీ ప్రతినిధులు వాసిరెడ్డి రామనాథం, కె. కరుణాకర్, అధికారులు, పాల్గొన్నారు.

# భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం పనులు చేపట్టాలి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి దగ్గరగా ఉందని, నూతన కలెక్టరేట్ నిర్మాణం జరిగినందున, అప్పుడు పాత కలెక్టరేట్ లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. రూ. 10 కోట్లతో పాత కలెక్టరేట్ కు రెనోవేషన్ పనులు, వసతుల కల్పన చేపట్టి, మొదటి సంవత్సరం తరగతులు నిర్వహించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. భవిష్యత్తులో రెండో సంవత్సరం మరో వంద మంది విద్యార్థులు రానున్నట్లు, వసతుల దృష్ట్యా భవిష్యత్ అవసరాలకు అనుకూలంగా ఉందా లేదా అధికారులు పరిశీలన చేయాలన్నారు. రూ. 108 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలకు సంబంధించి వివిధ భవనాలు వస్తాయని, వాటన్నిటికి కావాల్సిన స్థలం, స్థలాన్ని ఎలా సర్దుబాటు చేయాలో ఆలోచన చేయాలన్నారు. భవిష్యత్తులో మంచి కళాశాలకు కావాల్సిన వసతులన్ని ఉండాలి కాబట్టి కలెక్టర్, వైద్య కళాశాల అధికారులు మాట్లాడి, రాబోయే తరాలకు అన్ని వసతులతో మంచి వైద్య కళాశాల అందించేందుకు కార్యాచరణ చేయాలన్నారు. ప్రస్తుతం పాత భవనంలో తరగతులు జరుగుచున్నాయని, మరొకసారి క్రొత్త భవనాలకు స్థలాన్ని పరిశీలించి, తదుపరి నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వ వైద్యశాల కు సంబంధించి, అన్ని వివరాలు తెలుసుకోవడానికి క్షేత్ర పరిశీలన చేసినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సి. సరిత, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, కళాశాల వివిధ విభాగాల అధికారులు డా. ఎల్. కిరణ్ కుమార్, డా. బి. బాబు రత్నాకర్, డా. రాథోడ్ వినాయక్, డా. ఎం. రాధిక, డా. బి. దివ్యదర్శిని, డా. డి. చండిప్రియ, డా. జి. కరిష్మ, ఆర్ఎంఓ లు డా. బి. అమర్ సింగ్, డా. బి. రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు




# ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో విచారణ జరిపిస్తాం



**ఖమ్మం సూర్య బ్యూరో..**బాధితుల ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సమస్యను చట్టపరిధిలో పరిష్కారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో అధికంగా భూ వివాదాలు, కుటుంబ , వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు , భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ బాధితులకు భరోసా కల్పించారు.

# నేడు సింగరేణి ఎక్సైజ్ కార్యాలయంలోవాహనాల వేలం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 5)క్రాస్ రోడ్‌లోని సింగరేణి ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం వాహనాల వేలం ను నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ జూలీఫికర్ తెలిపారు.వివిధ కేసులలో పట్టుపడిన వాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాలతో బహిరంగ వేలంలో వేయటం జరుగుతుందన్నారు.వేలంలో పాల్గనే వారు వేలం వెంటనే సొమ్మును చెల్లించాలన్నారు.అసక్తిగల వారు ఎవరైనా వేలంలో వాహనాలు కొనుగోలు చేయవచ్చన్నారు.

# భరోసా' కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం (సూర్య బ్యూరో):లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ, పరిహారం ఇప్పించేవరకూ "భరోసా సెంటర్" అండగా నిలుస్తుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో అవరణలో వున్న భరోసా సెంటర్ ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, న్యాయాధికారి,పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే ఎవరి పరిధిలో వారు పనిచేస్తూ సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. వీటితో పాటు ఈ భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు.అందుబాటులో వున్న లీగల్, మెడికల్, చిన్నారుల కౌన్సెలింగ్ గదులు, స్టేట్మెంట్ రికార్డు సమావేశ గదులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ గణేష్, సిఐ అంజలి, ఎస్సై స్రవంతిరెడ్డి,భరోసా టీమ్ పాల్గొన్నారు.

## గుత్తా వెంకటేశ్వర్లు ను పరామర్శించిన బిజెపి నాయకులు

**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**



ఫిబ్రవరి 5 రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామం చిమ్మపుడి గ్రామ ఉపసర్పంచ్, ఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వర్లు వ్యక్తిగత అనారోగ్య దృష్ట్యా హైదరాబాదు అపోలో హాస్పిటల్లో సర్జరీ చేయించుకొని తిరిగి వారి గ్రామమునకు చేరుకొని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఖమ్మం నుండి బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు సెన్సార్ బోర్డు మెంబర్ విద్యాసాగర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేరు అసెంబ్లీ అభ్యర్థి నున్నా రవి కుమార్ లు గుత్తా వెంకటేశ్వర్లు ను పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు

## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట అల్పాహార పంపిణీ ప్రారంభించారు. పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి సంవత్సరాంతర పరీక్షలకు ప్రతిరోజు సాయంత్రం నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులకు సోమవారం నుండి అల్పాహారం పంపిణి ప్రారంభించారు. అల్పాహారం 60 రోజులు పాటు అల్పాహారాన్ని విద్యార్థులకు అందించడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాస్ రావు తెలిపారు. ఆళ్ల అప్పారావు, పసుమర్తి విశ్వనాథం, గద్దె శ్రీనివాసరావు, అవులూరి రామకృష్ణరెడ్డి, వసుమతి ఉమామహేశ్వరరావు, ఆళ్ల వెంకయ్య లు అల్పాహార దాతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందరూ బాగా చదివి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ గ్రేడులను సాధించాలని కోరారు.

## ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం దుర్మార్గం

**దోషులను కఠినంగా శిక్షించాలి**

**టిటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖమ్మం పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు**

**డా.వాసిరెడ్డి రామనాథం డిమాండ్**



**మధిర : సూర్య (మేజర్ న్యూస్)** పేద ప్రజల సంక్షేమం కోసమే ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం ధ్వంసం చేసిన దుండగుల ను కఠినంగా శిక్షించాలని తెలంగాణ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖమ్మం పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం డిమాండ్ చేసారు సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఖమ్మం పట్టణంలోని కరుణగిరి వద్ద రాజీవ్ గృహకల్ప లో నెలకొల్పిన యన్.టి.ఆర్. విగ్రహం చేయిని విరగకొట్టి ధ్వంసం చేయటాన్ని దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. పేద ప్రజలకు సేవలందించిన మహనీయుల విగ్రహాలను నెలకొల్పుకుని, నిత్యం వారిని స్మరించుకుంటామని, అలాంటి వారి విగ్రహాలను ధ్వంసం చేయటం, అవమానకరంగా ప్రవర్తించటాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ఈ ఘటన పట్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి, దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, మధిర పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మల్లాది హనుమంతరావు, చెరుకూరి కృష్ణారావు, మహిళా విభాగం కార్యదర్శి మేడేపల్లి రాణి, టిడిపి నాయకులు గద్దం రమేష్, వేల్పుల కొండ, మేడా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లరి మూకపై కేసు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం ప్రభుత్వఆసుపత్రి అవరణలో శనివారం రాత్రి జరిగిన దాడిఘటన పై ఖమ్మం టూటౌన్ పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 53/2024.
యూ/ఎస్ 143, 147, 148, 307, ఆర్/ డబ్ల్యు 149 ఐపీసీ కింద మొత్తం 18 మంది నిందుతలపై కేసు నమోదుచేసి11మందిని అరెస్టుచేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూటౌన్ ఇన్స్పెక్టరు బాలకృష్ణ తెలిపారు. ఏడుగురు నిందితులు పరారీలో వున్నారని త్వరలోనే వారిని అరెస్టు చేస్తామన్నారు. దాడులు దౌర్జన్యాలు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు ఖమ్మం రూరల్ మండలం పరిధిలో శనివారం రాత్రి కోదాడ క్రాస్ రోడ్డు వద్ద దాబా లో ఖమ్మం నగరానికి చెందిన అల్లరిమూక బిల్లుచెల్లించే విషయంలో వివాదం మొదలై అక్కడే ఉన్న ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులతో ఘర్షణకు దిగారు ఇందులో గ్రామానికి చెందిన ఇనుప రాంబాబుకు తీవ్ర గాయాలయ్యాయి క్షతగాత్రుని జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు అతన్ని పరామర్శించేందుకు వినోద్ మహేష్ కాళీచరణ్ సాయి గోవర్ధన్ ఉదయ్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తిరిగి వెళ్తుండగా వారిపై రేవతి సెంటర్ నెహ్రూ నగర్ దంసలాపురం కొత్త కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన అల్లరి మూకలు కర్రలు రాడ్లతో దాడిచేశారు. ఈ ఘటనలో వినోద్, మహేశ్ కాళీచరణ్ లకు తీవ్ర గాయాలయ్యాయి దాడులను అరికట్టేందుకు ప్రయత్నించిన ఖమ్మం రూరల్ ఎస్.ఐ. సురేశ్ పై కూడా దాడి చేశారు దీనిపై నెల్లూరు వినోద్ ఫిర్యాదు మేరకు 18 మందిపై కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ తెలపారు. ఖమ్మం రూరల్ ఎస్.ఐ. సురేశ్ ఫిర్యాదు మేరకు రెండో కేసు కూడా నమోదు చేశారు అరెస్ట్ అయిన నిందితులు కొల్లి ఉదయ్(28) కొమ్ము విజేత(30) పగిడికత్తుల ప్రశాంత్ (28)దూంగురోత్ హుస్సేన్(28) కొల్లి అభినయ్ (26) చిలపాగ వినయ్(28) లింగపోగు దిలీప్(26) వీరంతా రేవతీ సెంటర్ నెహ్రూ నగర్ పట్నాగి ఉపేందర్ (27) బి కే బజార్ మందా సుబ్రమణ్యం అలియాస్ సుబ్బు అలియాస్ బబ్లు (28)ముస్తాపనగర్ బుడిగ అశోక్ (27)బొడ్రాయి బజార్ ఖానాపురం గుంజులూరి వినోద్ కుమార్ఏ వివేక్,(23) దంసలాపురం కొత్త కాలనీ

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మండల పరిధిలోని తిరుమలాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవలే గ్రేట్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన అంబటి శాంతైన శాంతయ్యను, అదే పాఠశాలలో పనిచేస్తూ ఇటీవలే రిటైర్మెంట్ అయినముత్తినేని నాగేశ్వరరావుకు ,అదే పాఠశాలలో పార్ట్ టైం స్వీపర్గా పనిచేస్తూ ఇటీవలే రిటైర్ అయిన బెల్లంకొండ పుల్లయ్యను పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ కార్యదర్శి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల్ నోడల్ అధికారి వీరపనేని శ్రీనివాసరావు, నాగులవంచ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రమోషన్ పై వెళ్లినవారు ,రిటైర్మెంట్ అయిన వాళ్ళ యొక్క సేవలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధి కోసం, విద్యాభివృద్ధి కోసం వారు అంకితభావంతో పనిచేశారని వారు తెలిపారు. చక్కటి క్రమశిక్షణతో పని చేసే వారికి ఎక్కడైనా గుర్తింపు ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం బాబురావు ,పాఠశాల ఉపాధ్యాయులు అబ్దుల్ జాన్ బి సుంకర స్వాతి, ఎస్కే కరీముల్లా, గ్రామ కార్యదర్శి మరీ రాధిక, అంగన్వాడీ టీచర్ సీతారత్నం, పాఠశాల సిబ్బంది వెంకమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు .



## నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఖమ్మం సీపీ దిష్టిబొమ్మ దగ్ధం




నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ సీపీఐ ఎంఎల్ ప్రజాపంధా నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ప్రజాపంధా ఆధ్వర్యంలో ఖమ్మం సీపీ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం ను చేపట్టారు. ఈ సందర్భంగా ఇఫ్టూ పాలేరు డివిజన్ కార్యదర్శి పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ .... ఖమ్మం సీపీ ప్రజాపంధా నాయకుల పై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.సీపీ కావాలనే ఉద్దేశ్య పూర్వకంగా రౌడీ షీటర్స్,అనే అనుచిత వ్యాఖ్యలు చేయటం ను తీవ్రంగా ఖండించారు. నిరంతరం ప్రజా ఉద్యమాలు కార్మికుఏల సమస్యల పై నిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజాపంధా నాయకులు ఆశోక్,పుల్లయ్య, హనుమంతరావు లపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని. కోరారు. రౌడీషీటర్స్ కేసులు ను తొలిగించాలని కోరారు.లేని పక్షంలో 'పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శివలింగం, చిర్రాభిక్షం,పగిడికత్తుల నాగేశ్వరరావు,షకీలా తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్

ఫిబ్రవరి 5 తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మొలుగూరి వీరయ్య ఆధ్వర్యంలో డైరీని మంత్రి తుమ్మల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాబురావు, కనకపూడి రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలక ప్రభాకర్, రాష్ట్ర లీగల్ చీఫ్ అడ్వైజర్ తాళ్లపల్లి వెంకటరత్నం, జిల్లా మెసెంజర్ సంఘం అధ్యక్షుడు ఇస్మాయిల్, జిల్లా బాధ్యులు యాకూబ్ పాషా, బాలకృష్ణ, మండల బాధ్యులు సీఆర్పీలు పాల్గొన్నారు.

## నూతన పదవి బాధ్యతలు చేపట్టిన సిఐ శ్రీహరి కు శుభాకాంక్షలు తెలిపిన కొంటెముక్కుల నాగేశ్వరరావు

**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**

ఫిబ్రవరి 5 రఘునాథపాలెం మండలం నూతన సిఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన సిఐ శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసిన కోటపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కొంటెముక్కుల నాగేశ్వరరావు, రఘునాథపాలెం మండలం మహిళా అధ్యక్షురాలు బండి రమా, తంగెళ్లపల్లి వెంకన్న, పగిళ్ల కృష్ణ, తగరం ఉప్పల్లి కోటపాడు యూత్ బరిగల ఉపేందర్ సాజిద్ లక్ష్మీనారాయణ, నాని, సంతోష్ తదితరులు పాల్గొన్నారు



# 2-3 అడుగులకు చేరిన చెరువు నీరు....!

**చేపల వేట చేయకుంటే... 100 టన్నుల చేప గోవిందా...**

**మత్స్యకారుల విజ్ఞప్తి మేరకు చెరువులో ఏడీ నీటి కొలతలు**

**మా గోడు పట్టించుకోండి...832 మంది మత్స్యకారులు వేడుకోలు**






**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోనే పెద్ద చెరువులలో చెరువుమాధారం చెరువు ఒకటి... ప్రస్తుతం చెరువు పరిస్థితి దారుణంగా ఉంది. 2-3 అడుగుల నీటి మట్టం ఉంది.ఇది ఇలా ఉండగా ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో చేపల వేట చేయకుంటే దాదాపు 100 టన్నుల చేప చనిపోయే ప్రమాదం ఉందని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు.చెరువు పై మంగాపురంతండా, రాయగూడెం, రాజారాంపేట, చెరువుమాధారం గ్రామాలకు చెందిన దాదాపు 832 మంది మత్స్యకారులు ఆధారపడి జీవిస్తున్నారు. గత మూడేళ్ల నుంచి వివిధ కారణాల వలన మత్స్యకారులు చేపల వేట -సాగించలేదు.ఈ ఏడాది చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చేపల వేట సాగించేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం అనుమతి కోసం నాలుగు లక్షల ఫీజు కూడా ప్రభుత్వంకు చెల్లించారు. కాదా శ్రీమాదారంలో చెరువులో చేపల వేటను సాధించేందుకు అనుమతి ఇవ్వాలని మత్స శాఖ ఏ డి ఆంజనేయ స్వామిని ఆశ్రయించారు. ఈ మేరకు చెరువులు నీటి పరిస్థితిని తీసుకునేందుకు సోమవారం ఏడి ఆంజనేయస్వామి నాటు పడవలో సొసైటీ పాలకవర్గం ప్రతినిధులతో కలిసి నీటి కొలతలు తీసుకున్నారు. పలుచోట్ల రెండు అడుగులు మరికొన్ని చోట్ల మూడు అడుగులు నీటి సామర్థ్యం ఉన్నట్టు ఏడి తెలిపారు. ఈ సందర్భంగా చేపల వేట సాగింది ఉంటే తామంతా తీవ్రంగా నష్టపోతామని మత్స్యశాఖ అధికారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య సొసైటీ ఉపాధ్యక్షుడు ధారావత్ రాధాకృష్ణమూర్తి, చెరువు మాదారం, టిఇసిఎస్ మాజీ అధ్యక్షుడు ఈఊరి శ్రీనివాస్ రెడ్డి,తాజావత్తు బాలు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**





ఖమ్మం, (సూర్య బ్యూరో)నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యమని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 12వ తేదీన చేపట్టే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం (నేషనల్ డివార్మింగ్ డే) పై సోమవారం వైద్య ఆరోగ్య, విద్య, సాంఘిక సంక్షేమం, మున్సిపల్, మహిళ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమం, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 01- నుంచి 19 సంవత్సరాల లోపు బాల బాలికలకు నులిపురుగుల నివారణ మందు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని అన్నారు. చిన్నారులలో అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న నులిపురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 12వ తేదీన నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించనుందన్నారు. ప్రతి సంవత్సరం రెండు విడతలుగా, ఫిబ్రవరి, ఆగస్టు మాసాల్లో చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి చిన్నారికి నులిపురుగుల నివారణ అల్బెండజోల్ మాత్రను తప్పక వేయించాలన్నారు. జిల్లాలో సుమారు 2 లక్షల 80 వేల 579 మంది 01-19 సంవత్సరాల వారు ఉన్నట్లు, వీరందరికి నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు సరఫరా చేయాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. పంపిణీ చేసిన మాత్రలను చిన్నారులకు అందజేసేందుకు ప్రణాళికను రూపొందించి అమలు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, జూనియర్ కళాశాల, ఐటిఐ, పాలిటెక్నిక్, కళాశాలల్లోని విద్యార్థులతోపాటు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించాలన్నారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి అక్కడ విద్యార్థులందరకు అల్బెండజోల్ మాత్రలు అందంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అల్బెండజోల్ మాత్ర మూలంగా నులిపురుగుల నుండి ఏవిధమైన రక్షణ కలుగుతుంది, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత నియంత్రణ, పోషకాల గ్రాహ్యతను మెరుగుపరచే ప్రయోజనాలు కలుగుతాయన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 1 నుండి 2 సంవత్సరాల చిన్నారులకు సగం మాత్ర ను పొడిచేసి సులభంగా మింగగలిగేలా సురక్షితమైన నీరు కలిపి ఇవ్వాలన్నారు. 2 నుండి 19 సంవత్సరాల వయస్సు వారికి ఒక మాత్ర చొప్పున పంపిణీ చేసి వినియోగించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. మాత్ర వేసుకొనని వారిని గుర్తించి ఈనెల 19వ తేదీన మాప్ ఆప్ రోజున వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య వాహనాలు, టాం టాం ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. గ్రామసభల్లో ఎజెండాగా నులిపురుగుల నివారణ గురించి అవగాహన కల్పించాలన్నారు. బడి బయట పిల్లలు, వలస కార్మికుల కుటుంబాల పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, కార్యక్రమ నిర్వహణలో భాగస్వామ్యం చేయాలన్నారు. వంద శాతం పిల్లలకు మాత్రలు అందజేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. డి. రాములు నాయక్, డిసిహెచ్ఎస్ డా. వెంకటేశ్వర్లు, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, డిఐఓ డా. ప్రమీల, మైనారిటీ శాఖ ఆర్సీఓ ఎం.జె. అరుణకుమారి, బిసి సంక్షేమ శాఖ ఆర్సీఓ టి. అంజలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి మంత్రి తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

ఫిబ్రవరి 5 రఘునాథపాలెం మండలం చింతకుర్తి గ్రామం బిఆర్ఎస్ పార్టీ నుండి 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఈ కార్యక్రమంలో తమ్మిని నాగేశ్వరావు, ఎంపీటీసీ మాలోత్ లక్ష్మి ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో కేతినేని సీతారామయ్య, ఆడెపు హనుమంతరావు, గోడ్ల వెంకన్న, బానోతు సాయికృష్ణ, పొట్టపల్లి ఉపేందర్, లింగన్నబోయిన లక్ష్మీనారాయణ, పేరపోగు ప్రసాద్, బాదావత్ శ్రీను, బాదావత్ నాగేశ్వరరావు, చాగంటి సైదులు, పాలెల్లి ఉపేందర్, బాదావత్ సాయి, కేలోతు శివ, నారపోగు వెంకటి, గార్లపాటి నాగరాజు,గుగ్గిల శేషయ్య, నారపోగు సురేష్, కొండ్రు బాబు, గుండేటి నగేష్, బానోత్ పూల్యా, బానోతు కృష్ణ,గుడ్ల వినయ్ కుమార్, నంద్రు హుస్సేన్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది

## నా భూమి నాకు ఇప్పించండి....

**జాతీయ రహదారి పనులను అడ్డుకున్న రైతు**

**జిల్లా అధికారుల ఆధ్వర్యంలో సర్వే....**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** కోదాడ-కురవి జాతీయ రహదారి నిర్మాణం కు సంబంధించి రైతుల వద్ద నుంచి పొలాలు తీసుకున్న సమయం లో ఓ రైతు తన పొలం ను ఎక్కువగా తీసుకున్నారని ఫిర్యాదు చేయటంతో పాటు, పనులను అడ్డుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి కి చెందిన పిట్టల వెంకన్న అనే రైతుకు 1.14 కుంటల భూమి ఉంది.జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తన కు చెందిన 5 కుంటల భూమి ని అధికారులు తీసుకుని,డబ్బులు చెల్లించారు.కానీ కొలతల సమయంలో దాదాపు 10 కుంటల భూమి ని తీసుకోవటంతో రైతు వెంకన్న అగ్రహం వ్యక్తం చేశారు.తన భూమి ఇచ్చే వరకు పనులు చేయనీయమని పనులు అడ్డుకున్నారు.దీంతో ఆ ప్రాంతం వరకు పనులు నిలిచిపోయాయి..జిల్లా మండల అధికారులు చొరవ తీసుకుని సదరు రైతును ఒప్పించిన అంగీకరించలేదు. పూర్తిస్థాయిలో సర్వే చేసి కొరకు పనులు చేసేది లేదని రైతు ఆందోళనకు దిగారు. మేరకు సోమవారం జిల్లా సర్వే అధికారి శ్రీనివాసరావు సర్వే చేపట్టారు.తనకున్న పట్టాదారు వార్షికోత్సవం వరకు తన భూమిని చూపాలని రైతు పట్టుపట్టారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు కుక్కల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2. లక్షల భీమా చెక్కు అందజేత

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని సుర్దేపల్లి గ్రామానికి చెందిన పచ్చిపాల జయమ్మ కు రూ.2 లక్షల భీమా చెక్ ను సోమవారం బ్యాంక్ మేనేజర్ శశాంక్ చేతుల మీదుగా అందించారు. నేలకొండపల్లి ఏపీజీవీబీ బ్రాంచి పరిధి లో సుర్దేపల్లి గ్రామానికి చెందిన సత్యం ప్రధాన మంత్రి జీవన జ్యోతి ఇన్సూరెన్స్ పథకంలో ద్వారా ఆయన సతీమణి జయమ్మ కు అందించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఆర్.ఉపేంద్రబాబు, అకౌంటెంట్ కొమరయ్య, క్యాషియర్ వీరేష్, వై.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య కేంద్రం లో అపరిశుభ్రత

-మతాశిశు దావాఖానలో లోపించిన పారిశుద్యం
-శానిటేషన్ కి లక్షలు వేచ్చిస్తున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏజన్సీ
-వైద్యం కోసం వచ్చేవారికి హాస్పిటల్ ఆవరణలో మందు బాటిళ్లు, చెత్తా దర్శనం







కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – ప్రభుత్వాలు కోట్లు ఖర్చు చేస్తున్నా ఆసుపత్రుల తీరు మెరుగుపడడం లేదు. ప్రయివేటు హాస్పిటల్ కి వెళ్ళేవారికి ముందు రోగం కన్నా అక్కడి వాతావరణమే రోగికి కాస్త ఉపశమనం కలిగిస్తుంది. కానీ ఎన్ని కోట్లు కుర్పుపెట్టినా ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల అధికారుల పర్యవేక్షణ, సిబ్బంది నిర్లక్ష్యం వెరసి రోగుల పాలిట శాపమవుతుంది. కోట్ల వ్యయం తో నిర్మించిన రామవరం లోని మతాశిశు కేంద్రం ఆవరణలో అడుగడునా అపరిశుభ్రం దర్శనమిస్తుంది. డాక్టర్ ని దేవునిగా చూస్తు ఆసుపత్రిని ఆలయంగా భావిస్తారు అలాంటి దేవాలయాన్ని అపరిశుభ్రం గా ఉంచడమెంటని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

-నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న ఏజెన్సీ...

హాస్పిటల్ పారిశుద్య పనులు, నిర్వహణ పకడ్బందీగా నిర్వహించెందుకు ఏజెన్సీకి కాంట్రాక్టు పద్దతిన వైద్యశాఖ బాధ్యతలు అప్పగిస్తుంది. ఇందుకు గాను ఏజన్సీ కి భారీగా నే డబ్బులు చెల్లిస్తుంది. ఏజన్సీ ఆసుపత్రి శుభ్రత పట్ల పూర్తీ బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఏజన్సీ నియమించిన సిబ్బంది బాధ్యతలోపం మతాశిశు కేంద్రం లో ఆవరణలో పెరుకున్న అపరిశుభ్రతే వారి తీరుకి అద్దం పడుతోంది. ఆసుపత్రికి నిత్యం వందల సంఖ్యలో గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులు వైద్య సేవలు పొందేందుకు వస్తుంటారు. పర్యవేక్షణ లోపం కారణంగా అసాంఘిక కార్యక్రమాలకు, మందుబాబులకు అడ్డాగా మారుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఆరోగ్య కేంద్రానికి ఎదురుగానే మందుబాటిల్లు, చెత్త కుప్పలుగా దర్శనమిస్తున్నా ఏమి పట్టనట్లు వ్యవహరిస్తోంది శానిటేషన్ సిబ్బంది.

**-స్వచ్ఛభారత్ లక్ష్యం నెరవేర్చడం లో మున్సిపాలిటీ నిర్లక్ష్యం..**

**-తమకేమీ పట్టదంటున్న శానిటేషన్ సిబ్బంది.**

స్వచ్ఛభారత్ లో భాగంగా లక్షలు వెచ్చించి, కొత్తగూడెం పురపాలక సంఘం మతాశిశు కేంద్రం వద్ద నిర్మించిన మూత్రశాల నిర్వహణ లేక పరమ దరిద్రంగా తయారైంది. బయటికి అందంగా స్వచ్ఛభారత్ పెయింటింగ్స్ తో ఉన్న లోపల అద్వాన్నంగా ఉండి, పైన పటారం లోన లొటారం అన్న చందంగా ఉంది. గుట్కా ప్యాకెట్లు, మందుబాటిళ్లు, బహిరంగ మలమూత్ర విసర్జనతో ఆసుపత్రికి వొచ్చేవారికి రోగం తెచ్చేలా ఉంది. ఆసుపత్రి శానిటేషన్ ఏజెన్సీ మాత్రం ఆసుపత్రి బయట, మూత్రశాల శుభ్రం చేసే బాధ్యత తమది కాదని, అది మున్సిపల్ కార్మికుల పని అని తప్పించుకుంటుంది.

## కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం మొదలైంది

-కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్ బాదావత్ అనుష



లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం మొదలైంది. మండలంలోని ఉమ్మడి చాతకోండ గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ బాదావత్ అనుష బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తూము చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ పొంగులేని శ్రీనివాసరెడ్డి అనుచరుడు తూము చౌదరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పొంగులేటి అనుచరుడు తూము చౌదరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబాబు మాట్లాడుతూ అనుషను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాతో పాటు నడిచిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని, ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని కార్యకర్తలకు భరోసానిచ్చారు. తెలంగాణ రాష్ట్రన్ని కేసీఆర్ అప్పులపాలు చేశారని ప్రజాలందరూ ఈ నిరంకుశ బీఆర్ఎస్ పాలనను గద్దెదించి నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీకి శ్రీకారం చుట్టారని అన్నారు.సోనియా గాంధీ ప్రకటించిన ఆరు డిక్లరేషన్ లను గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. త్వరలో మండలంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీకి లక్ష్మీదేవి పల్లి మండలం నుంచి అధిక మెజారిటీ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ గౌస్ భాయ్, ఉమ్మడి చాతకొండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకురాలు,మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డివి నే ఇల్లందు మున్సిపల్ చైర్మన్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**-గత రెండు సంవత్సరాలుగా ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పై బిఆర్ఎస్ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం కథ నేటితో సమసిపోయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవిశ్వాసంపై ప్రిసేడింగ్ ఆఫీసర్ గా నియమింపబడ్డ ఆర్డీవో శిరీష సోమవారం నాడు స్థానిక మున్సిపాలిటీ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి 17 మంది కోరం సభ్యులు హాజరు కావాల్సి ఉండగా 15 మంది మాత్రమే హాజరు కావడంతో అవిశ్వాసం వీడిపోయిందని ఆర్డీవో శిరీష ప్రకటించారు. అయితే తొలుత 15 మంది హాజరు కాగా మరో అరగంట వ్యవధి ఇచ్చామని, అయినా కూడా 2/3 వ వంతు కోరం పూర్తి కాకపోవడంతో డీవి పై పెట్టిన అవిశ్వాసం వీగిపోయిందని ఆమె ప్రకటించారు. అవిశ్వాస పరీక్ష ప్రశాంతంగా జరగాలని హైకోర్టు ఆదేశాల మేరకు కౌన్సిలర్లకు మూడంచెల సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేశామని, అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలో 144 సెక్షన్ కూడా విధించామని ఆమె పేర్కొన్నారు.

-మున్సిపల్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత

19 మంది కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు పై పెట్టిన అవిశ్వాస తీర్మాన సమావేశం సోమవారం ఉదయం స్థానిక కార్యాలయంలో నిర్వహించగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. క్యాంప్ నుండి సరాసరి 17 మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరవుదామని వస్తుండగా ఎమ్మెల్యే ఆయన అనుచరులు మూడవ వార్డు కౌన్సిలర్ ను ఎత్తుకుపోవడంతో కొంతసేపు ఉధృత వాతావరణం చోటుచేసుకుంది. అదే సమయంలో సిపిఐ పార్టీకి చెందిన 23వ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్ ను సైతం ఆ పార్టీ అధిష్టాన ఒక నాయకులు తీసుకెళ్ళిపోవడంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య కొంత సేపు గలాటా జరిగింది. మిగిలిన 15 మంది కౌన్సిలర్లు సమావేశ మందిరంలోకి హాజరు కాగా కోరం పూర్తి కావకపోవడంతో అవిశ్వాసం వీగిపోయింది.



-ఎమ్మెల్యే కోరం పై మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఫైర్

ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడని మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్ ధ్వజమెత్తారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన మూడో వార్డు కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావును సమావేశానికి హాజరు కాకుండా తన అనుచరులతో బలవంతంగా కారులో ఎక్కించుకుపోయాడని ఆమె ఆరోపించారు. ఈ దారుణాలను పోలీసులు చూస్తూ కూడా ఏమి చేయలేకపోయారని, అదేవిధంగా సిపిఐ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్ ను కూడా తమ కళ్ళ ఎదుట నుండే తీసుకెళ్లి పోయిన కనీసం వారించలేకపోయారని ఆమె వాపోయారు. అక్రమ పద్ధతిలో అవిశ్వాస పరీక్షను నిర్వహించిన అధికారులపై ప్రభుత్వం చర్య తీసుకోవాలని, మళ్లీ అవిశ్వాస పరీక్షను పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ కౌన్సిలర్లతోపాటు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ కూడా మున్సిపల్ కార్యాలయ గేటు ముందు అరగంట సేపు ధర్నా నిర్వహించారు.

**-నా భర్తను అప్పగించండి**

అవిశ్వాస పరీక్షకు హాజరు కావడానికి మున్సిపల్ కార్యాలయానికి వస్తున్న తన భర్త కోక్కు నాగేశ్వరరావు ను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆయన అనుచరులు



అపహరించుకు వెళ్లారని, ఈ దారుణాన్ని టీవీలో చూసిన తాను మున్సిపల్ ఆఫీస్ కి వచ్చానని, తక్షణమే తన భర్తను అప్పగించాలని నాగేశ్వరరావు భార్య , కుమార్తె మున్సిపల్ గేటు ముందు కొంతసేపు ధర్నా నిర్వహించారు. తన భర్త కోక్కు నాగేశ్వరరావు కుడి చెయ్యి విరిగి అనారోగ్యంగా ఉన్నాడని, అతనికి ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆమె అన్నారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తమ కుటుంబాన్ని అనేక విధాలుగా ఇబ్బందులు పాలు చేశారని ఈ సందర్భంగా ఆమె ఆరోపించారు.

**-కంప్లైంట్ పై కేసు రిజిస్టర్ చేస్తాం**

ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావును కాంగ్రెస్ ఎమ్మెల్యే అపహరించుకు పోయాడని మాజీ శాసన సభ్యురాలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అపహరించిన వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతామని ఇల్లందు డిఎస్పి ఎస్వీ రమణమూర్తి పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు భారీ సెక్యూరిటీతో అవిశ్వాస పరీక్ష నిర్వహించడం కోసం పోలీసులు బలగాలను మొహరించారు. పట్టణంలోని ప్రధాన కూడల్లలో ఇల్లందు, కొత్తగూడెం డీఎస్పీలు ఎస్వీ రమణమూర్తి, అబ్దుల్ రహమాన్ ఆదేశాల మేరకు చుట్టుపక్కల పోలీస్ స్టేషన్ల నుండి మహిళ పోలీసులను కూడా రప్పించి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## టిపిటిఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి :



**–జోగా రాంబాబు టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు**

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని అనంతోగు బాలికల ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహా సభ గోడ పత్రికలను ఆవిష్కరణ చేశారు. అనంతరం టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి చాట్ల శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశం లో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు మాట్లాడుతూ ఈ నెల 11,12తేదీలలో జరుగు మహాసభల కు ముఖ్య అతిధులు గా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ చేనేత శాఖ మంత్రి వర్యులు ,తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ గృహ సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ. శాఖ మంత్రి వర్యులు ధనసరి సీతక్క , ముఖ్య వక్తలు ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్, ప్రొఫెసర్ జి హరగోపాల్ ప్రొఫెసర్ బుర్ర రమేష్,బుర్రా వెంకటేశం విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్య నాయకులు హాజరుగుచున్నారని ఉపాధ్యాయులు మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఖమ్మం లో జరుగు రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహా సభలను జయప్రదం చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు బావ్ సింగ్, వై నాగేశ్వరరావు,ఉపాధ్యాయులు నాగేంద్ర బాబు, లక్ష్మి నారాయణ, బాను చందర్, లక్ష్మన్, లక్ష్మి బాయమ్మ, హైమ వతి, విజయశాంతి, యర్ర య్య, వసంత రావు, భద్రమ్మ, రాధ బాయి, స్వాతి, కొమరం రాంబాబు, కల్తి వసంత రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి తీర్చిన దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) – దానధర్మా ట్రస్ట్ ఆధ్వర్యంలో దుస్తులు, భోజనాల ఏర్పాటు చేసినట్లు చైర్మన్ గంట రాధా తెలిపారు సోమవారం మణుగూరు మండలం తిర్లపురం పంచాయతీ పరిధిలోని వలస ఆదివాసి గ్రామమైన పెద్దపెల్లిలో సుమారు 200 మంది పిల్లలకు, వృద్ధులకు భోజనం వసతి, మహిళలకు చీరలు పంపిణీ చేశామన్నారు ఈ సందర్భంగా చైర్మన్ గంట రాధా మాట్లాడుతూ పెద్దపల్లి గ్రామంలో పిల్లలు మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. వారందరికీ టెస్టులు నిర్వహించి మందులు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దుస్తులు భోజన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ట్రస్ట్ సభ్యులకు, దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శివాలయంలో అన్నదానం...





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, గోత్రనామర్చనలు, ధూపసేవా నాగ హారతి కార్యక్రమాలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని పర్సా రాఘవులు, కుమారి దంపతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమానికి అన్నదాతలుగా పాల్గొనదలచిన భక్తులు ఆలయ సిబ్బంది సెల్ నెం 9959108107 ను సంప్రదించాలన్నారు.

## పార్టీ నిర్ణయంమేరకే అవిశ్వాస సమావేశానికి గైర్హాజరు

**–సిపిఐ కౌన్సిలర్ రవీందర్**




ఇల్లందు టౌన్, సూర్య(మేజర్‌న్యూస్)ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పై అవిశ్వాసతీర్మానం విషయంలో పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని, జిల్లా పార్టీ, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మున్సిపల్ అవిశ్వాస తీర్మాన సమావేశానికి సోమవారం గైర్హాజరయ్యానని ఇల్లందు మున్సిపాలిటీ 23వ వార్డు సిపిఐ కౌన్సిలర్ స్పష్టం చేశారు. స్థానిక విఠల్ రావు భవన్లో సోమవారం రవీందర్ మాట్లాడుతూ సమావేశానికి వెళ్లకుండా అడ్డుకున్నారని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవంలేదని అన్నారు.సొంత నిర్ణయాలకు తావులేదని పార్టీ ఏ నిర్ణయం తీసుకున్న అందుకు అనుగుణంగా నడుచుకుంటానని పేర్కొన్నారు. నాలుగేళ్ళ కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానని, రాజకీయాలు పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారంకోసం పాలకవర్గం కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పాలకవర్గంలో ఎవరున్నా ప్రజలపక్షాన కమ్యూనిస్టు పార్టీ స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధిగా గళం విప్పుతానని, భవిష్యత్తులోనూ పార్టీ నిర్ణయం ప్రకారం నడుచుకుంటానని రవీందర్ స్పష్టం చేశారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీఓ కు సమ్మె నోటీసును అందజేసిన కార్మిక సంఘాలు



ఇల్లందుటౌన్, సూర్య(మేజర్‌న్యూస్) – కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మె నోటీసును సోమవారం ఇల్లెందు మండల పంచాయతీ అధికారి(ఎంపిఓ) చిరంజీవికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎస్కే. యాకుబ్ షావలి,జిల్లా నాయకులు తొగర సామెల్ సామెల్,పాయం వెంకన్న,ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు బి. వెంకటనారాయణ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎగ్గి విజయ్ కుమార్,పిల్లి ఝాన్సీ,భానోత్ కిషోర్, సిహెచ్.వెంకటేశ్వర్లు,ఊకే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ ఏరియాల్లో ఆక్రమణలు తొలగించాలి



**–ఈవోకు భద్రాద్రి మహిళా వెల్ఫేర్ ఫౌండేషన్ వినతి**

బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో ఎన్‌హెచ్ రహదారికి ఇరువైపులా డ్రైనేజీకి ముందు ఫుట్ పాత్ ఏరియాల్లో ఆక్రమణలను తొలగించాలని పంచాయతీ ఈవో కంది మహేష్ కు భద్రాద్రి మహిళా వెల్ఫేర్ ఫౌండేషన్ బాధ్యులు సోమవారం వినతిపత్రం సమర్పించారు. రోడ్డుకు ఇరువైపులా పురవీధుల్లో ఆక్రమణలు విచ్చలవిడిగా ఉన్నాయని, దీంతో ప్రతిరోజూ ఏదోఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల నివారించాలంటే ఫుట్ పాత్ లపై వ్యాపారాలు చేయకుండా, వాటిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో భద్రాద్రి మహిళా వెల్ఫేర్ ఫౌండేషన్ బాధ్యులు కందుల సుజాత, పాలెపు భవానీ, మాధవీలత, గంపల రవికుమారి, పప్పుల జయ, మాధవి, సుమతి, రాణి ఉన్నారు.

## ఎంఈవోకు సమ్మె నోటీసు ఇచ్చిన మధ్యాహ్నం భోజనం వర్కర్స్

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో పాల్గొంటామని తెలియజేస్తూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో టేకులపల్లి మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు టేకులపల్లి మండల విద్యాశాఖ కార్యాలయంలో సిబ్బందికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు కడుగుల వీరన్న, మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ నాయకులు ఈసం రానమ్మ, ఈసం నాగలక్ష్మి, మెట్ల మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంక్షేమ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం–2024 సంవత్సర క్యాలెండర్ ను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల మున్నూరు కాపు సంఘ అధ్యక్షకార్యదర్శులు వన్నం. కృష్ణమోహన్, గాండ్ల సురేష్, పినపాక నియోజకవర్గం కోఆర్డినేటర్ వలసాల వెంకటరామారావు, గోపిశెట్టి శివయ్య, ఆవుల కనకయ్య, సొసైటీ డైరెక్టర్ మామిడిపల్లి సీతారాములు,గాండ్ల మల్లయ్య, బత్తిని రామచందర్,జక్కుల రాజబాబు, మామిడిపల్లి శ్రీనివాస్, ఏనుగుల శీను,తోట రమేష్, ఎస్వీ నాయుడు, ప్రవీణ్, తుపుడి. శ్రీనివాస్, కేతమల్ల రమణయ్య, లక్ష్మీ శెట్టి భద్రం, భువనగిరి శివ, రమేష్ , నర్రా రంజిత్, మిరియాల భాస్కర్, సీతారాములు, కోయ హనుమంతరావు, పొన్నం రాము, జక్కుల సంపత్, మిరియాల శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే ను సన్మానించిన దోసపాటి

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్ )–వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ ని శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు..మేడారం జాతరకు వెళ్లి వస్తూ తిరుగు ప్రయాణంలో దోసపాటి వారి గృహంలో తేనేటి విందు స్వీకరించారు..అనంతరం వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో దోసపాటి పిచ్చేశ్వర రావు, ఓరుగంటి రమేష్, జీ ఎస్ రావు, శ్రీనివాస్ రావు,రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.



# బీసీ కులాలను ఎస్టీ జాబితాలో కలప వద్దు



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)** – గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో ఎస్టీ జాబితాలో చేర్చిన 11 బీసీ కులాలను ఎస్టీ జాబితాలో కలప వద్దని నేషనల్ ఎస్టీ కమిషన్ కు సోమవారం న్యూఢిల్లీలో ఖాన్ మార్కెట్ లోక్ నాయక్ భవన్ నేషనల్ ఎస్టీ షెడ్యూల్ కమిషన్ వారికి అఖిలపక్ష ఆదివాసి జేఏసీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర ఆధ్వర్యంలో ఆదివాసీల బృందం ఎస్టికమిషన్ కు మెమోరాండం అందజేశారు. అనంతరం సందా లింగయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో తెలంగాణలో ఆదివాసీలను తీవ్రమైన అంటరానితనంగా చూస్తూ ఉద్యోగ భర్తీలు చేయలేదని, ఐటీడీఏ లను నిర్వీర్యం చేసి ఆదివాసి హక్కులను అణసివేసే విధంగా పరిపాలన కొనసాగించిందని ఈ నేపథ్యంలో ఎస్టీ జాబితాలో 11 బీసీ కులాలను కలిపి కేసీఆర్ మళ్ళీ గద్దెనక్కాలని ఆశపడ్డారని అన్నారు... ఇప్పటికే షెడ్యూల్ ప్రాంతాలలో అన్ని రంగాలలో ఆదివాసులు వెనుకబడి ఉన్నారని గతంలో అసెంబ్లీలో తీర్మానం చేసిన 11 బిసి కులాల జాబితాను తెలంగాణ ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు... మెమోరనమా అందించిన వారిలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు లీగల్ అడ్వైజర్ రాష్ట్ర నాయకులు శ్రీనాథ్, తుడుందెబ్బ మాజీ రాష్ట్ర అధ్యక్షులువట్టం నారాయణ, గిరిజన అభ్యుదయ సంఘం భద్రాచలం బాధ్యులుసోయం శుక్రా మ్, అఖిల భారతీయ మహాసమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లేగెల్ యాదగిరి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఒలింపియాడ్ కు అర్హత సాధించిన బ్రిలియంట్ విద్యార్థులు



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్ ) – మండలపరిధిలోని సారపాకలోని బ్రిలియంట్ విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ కు అర్హత సాధించినట్లు విద్యాసంస్థల అధినేత బీఎస్ఆర్ సోమవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షలో అధిక సంఖ్యలో అర్హత సాధించి రాష్ట్రస్థాయి ఒలింపియాడ్ కు అర్హత సాధించడం గొప్ప విషయమని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. గణితం, సైన్స్ సబ్జెక్టుల్లో తర్ఫీదు పొందిన వీరంతా రాష్ట్రస్థాయి ఒలంపియాడ్లో విజయం సాధించడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తమ పాఠశాల నుంచే అధికసంఖ్యలో విద్యార్థులు ఒలంపియాడ్ రాష్ట్రస్థాయిలో అర్హత సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

# రోడ్డు భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలి

**– ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– రోడ్డు నిబంధనలను తప్పనిసరి గా ప్రతి ఒక వాహనదారుడు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని భద్రాచలం ట్రాఫిక్ ఎస్ ఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. జనవరి 15 నుండి ఫిబ్రవరి 14 వరకు జరుగుతున్న రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా , ఆటో డ్రైవర్లకు పాటించవలసిన రోడ్డు భద్రత నియమ నిబంధనల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, మద్యం సేవించి ఆటోలు నడిపితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.ప్రయాణికుల పట్ల ఆటో డ్రైవర్లు మర్యాదగా మాట్లాడాలని, అసభ్యంగా మాట్లాడితే అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టి రామవరంలో రోడ్డు సమస్యలను పరిష్కరించాలి

**– రైతు, యువజన నాయకుడు బానోత్ శ్రీనివాస్‌నాయక్**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – చిట్టి రామవరం, వనం దాస్ గడ్డ ప్రాంత రైతులు సరేనా రోడ్డుమార్గం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రైతు– యువజన నాయకుడు బానోత్ శ్రీనివాస్ నాయక్, పేర్కొన్నారు. ఈ రోడ్డు సమస్యలను పరిష్కరించాలని సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చిట్టి రామవరం వనందాస్‌గడ్డ ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం కొన్నేళ్ల డొంక రోడ్లను ఏర్పాటు చేసిందని చెప్పారు కాలక్రమేనా కొంతమంది రైతులు హాయ్ ఆ డొంక రోడ్లను కబ్జా చేసి పండిన పంట రవాణా చేసుకోవడానికి అవకాశం లేకుండా చేశారని వాపోయారు. అలాగే సర్వే నంబర్ 20/21 లో ప్రభుత్వం 1.15 ఎకరాల భూమిని స్మశాన వాటికకు కేటాయించింది దాన్ని కూడా కబ్జా చేశారని అన్నారు వెంటనే గ్రామ నక్ష ప్రకారం కబ్జాకు గురైన రోడ్డును విడిపించి కబ్జాకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు బానోత్ చందర్ నాయక్, భూక్య మహేష్, భానోత్ వంశీ తదితరులు పాల్గొన్నారు..



# నిమ్మి ఆనంద్ ఆధ్వర్యంలో బొమ్మలకొలువు

**– ప్రత్యేక ఆహ్వానితురాలుగా శారద బలరాం హాజరు**





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు ఏరియా వై.సి.ఓ.ఎ మహిళాక్లబ్ సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ అధ్వర్యంలో బొమ్మల కొలువు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా సంస్థ సీ అండ్ ఎండి సతీమణి శారద బలరాం, డైరెక్టర్ల సతీమణులు కళ్యాణి శ్రీనివాస్, కొత్తగూడెం సేవా అధ్యక్షురాలు మధురవాణి, మణుగూరు సేవా అధ్యక్షురాలు సుమ రామచందర్, కొత్తగూడెం కార్పొరేట్ సేవా అధ్యక్షురాలు అంజలి వెంకటేశ్వరరావు లు హాజరై బొమ్మల కొలువులను ప్రారంభి0చారు. ఈ సందర్భముగా సంప్రదాయబద్దంగా దుస్తులు ధరించి, సందేశాత్మకంగా బొమ్మలకోలువులను ఏర్పాటుచేయటం అబినందనీయమని, అంతరించిపోతున్న మన సా%శీ%ప్రదాయాన్నిముందు తరానికి తెలియచేసే విధంగా ఉన్నాయని అతిధులు తెలిపారు. అనంతరం మహిళలు వేసిన రంగవల్లులను అయోధ్య రామమందిరం సెట్టింగ్‌లను పరిశీలించి వచ్చాక పూజలు చేసారు. ఈ సందర్భముగా మహిళలు ఆటపాటలతో సందడి చేసారు. గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళాక్లబ్ సెక్రటరీ మణి మల్లయ్య, మహిళాక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# అవిశ్వాసానికి హాజరైన కౌన్సిలర్లు, హాజరు కానీ కౌన్సిలర్లు వీరే

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–మున్సిపాలిటీ సమావేశ మందిరంలో చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పై సోమవారం పెట్టిన అవిశ్వాసం పై జరిగిన ప్రత్యేక సమావేశానికి బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన రెండో వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి, నాలుగో వార్డ్ ఆజాం, ఐదవ వార్డు ఎలమందల వీణ, ఆరో వార్డు తోట లలితా శారద, ఏడవ వార్డు సామల మాధవి, ఎనిమిదవ వార్డు మడత రమా వెంకట్ గౌడ్, పదకొండవ వార్డు జెకె శీను, 12 వ వార్డు సిలివేరి అనిత, 13వ వార్డు కడకంచి పద్మ, 14 వ వార్డు సదా బిందు, 15 వ వార్డు చీమల సుజాత, 16 వ వార్డు గిన్నారపు రజిత, 18 వ వార్డు పాబోలు స్వాతి, 21 వ వార్డు కొండపల్లి సరిత, 24 వ వార్డు వాంకుడోత్ తారా లు హాజరయ్యారు. కాగా హాజరు కాని వారిలో ఒకటో వార్డు కౌన్సిలర్ వారా రవి, మూడవ వార్డు కొక్కు నాగేశ్వరరావు, 9వ వార్డు రేళ్ళ నాగలక్ష్మి, 10 వ వార్డు ధమ్మలపాటి వెంకటేశ్వరరావు, 17 వ వార్డు సయ్యద్ జానీ పాషా, 19వ వార్డు పత్తి స్వప్న, 20 వ వార్డు మొగిలి లక్ష్మి, 22వ వార్డు అంకెపాక నవీన్ కుమార్, 23 వ వార్డు కుమ్మరి రవీందర్ తో పాటు ఎక్స్ అఫీషియో సభ్యులు గా ఉన్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కూడా హాజరు కాలేదు.

# పలు పాఠశాలల్లో ఏంఎల్సీ ఓటు పై అవగాహన

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – టేకులపల్లి మండల పిఆర్‌టియు శాఖ ఆధ్వర్యంలో ఏహెచ్ఎస్ గంగారాం , జెడ్‌పిఎస్ ఎస్ ముత్యాలం పాడు పాఠశాలలో గ్రాడ్యుయేషన్ ఏంఎల్సీ ఓటు కోసం అందరు దరఖాస్తు చేసుకోవాలని ఓటు పై అవగాహనా సోమవారం కల్పించినట్లు తెలిపారు. ఫారం 18 దరఖాస్తు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పిఅర్‌టియు జిల్లా అసోసియేషట్ అధ్యక్షులు పూనెం నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు టీ రవీందర్, జెడ్‌పీఎస్ ముత్యలంపా డు ప్రధానోపాధ్యాయులు డి రాంచందర్ సింగ్ , జిల్లా కార్యదర్శి కే ప్రసాద్, మండల అధ్యక్షులు జి మోతిలాల్ , నాయకులు డి.రాజేష్ ఖన్నా , డి.మంగి లాల్ ,బి.కృష్ణ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కేంద్రానికి రైతు బాగు పట్టదా?




**రైతులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్**

**గిట్టుబాటు ధర ఊసే లేదు**

**ప్రాజెక్టులు కేఆర్ఎంబికి అప్పగిస్తే చూస్తూ ఊరుకోం**

**అభివృద్ధి ప్రదాత కేసీఆర్**

**విభజన హామీలు అమలు ఎక్కడ?**

**లోక్‌సభ చర్చలో ఎంపీ నామ నాగేశ్వరరావు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 05 ఖమ్మం సూర్య బ్యూరో :** బడ్జెట్‌లో ఏదో ఉంటదని ఊహిస్తే వ్యవసాయ రంగానికి, రైతులకు సర్వం మొండిచేయి చూపించారని బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నే, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరావు పేర్కొన్నారు. సోమవారం లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాణం సందర్భంగా జరిగిన చర్చలో నామ పాల్గొని మాట్లాడారు. ఇప్పటికీ రైతులకు గిట్టుబాటు ధర లేకుండా చేశారని అన్నారు. బడ్జెట్‌లో కనీస మద్దతు ధర అమలు గురించిన ప్రస్తావనే లేకపోవడం వల్ల అన్నదాతలు నిరాశ చెందారని అన్నారు. పి.ఎం. కిసాన్ సాయాన్ని రూ. 6వేలు నుంచి 10 వేలకు పెంచుతారని ఊదరగొట్టారని, కానీ బడ్జెట్‌లో ఎక్కడా ఆ ఊసే ఎత్తకపోవడం రైతులపై వారికున్న ప్రేమ ఎటువంటిదో స్పష్టమవుతుందని అన్నారు. కానీ దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని విధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో వ్యవసాయానికి , రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారని,దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు బంధు పథకం ప్రవేశపెట్టి, ఎకరాకు రూ. 10వేల పంట పెట్టుబడి సాయం అందించిన ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు.పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘన చరిత్ర కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు. 2022%--% 23 నాటికి దేశంలో రైతుల ఆదాయాన్ని డుబల్ చేస్తామని చెప్పారు.. కానీ బడ్జెట్‌లో ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు.కానీ తెలంగాణలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు మద్దతు ధర ఇచ్చి, రైతుల ఆదాయాన్ని కేసీఆర్ రెట్టింపు చేసిన చరిత్ర ఉందన్నారు.

**జిల్లాలో నవోదయ విద్యాలయం ఎక్కడ?**

విభజన హామీలు అమలు విషయంలో కేంద్రం తెలంగాణ పట్ల తీవ్ర వివక్షతనే ప్రదర్శిస్తూ వచ్చిందని, ఇంత వరకు చాలా హామీలు అమలుకు నోచుకోలేదని ఎంపీ నామ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా రాష్ట్రంలో 33 జిల్లాలున్నాయని, జిల్లాకో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇంతవరకు కేవలం 9 మాత్రమే ఏర్పాటు చేశారని, మిగతా వాటి గురించి ఎన్నిసార్లు ప్రస్తావించినా, ఎంత పోరాడినా ఇంత వరకు ఎందుకు మంజూరు చేయాలేదో కేంద్రం సమాధానం చెప్పాలని నామ లోక్‌సభ సాక్షిగా నిలదీశారు. ఈ విషయంలో కేంద్రం మొండిగా వ్యవహరిస్తుం దన్నారు.విభజన చట్టాన్ని తెచ్చి పదేళ్ళు కావస్తున్నా నేటికీ చాలా హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. తెలంగాణకు సంబంధించి కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, జిల్లాలో నవోదయ విద్యాలయం వంటి హామీల కోసం పెద్ద ఎత్తున పోరాడామన్నారు.

**ఆయిల్‌పామ్ కు మద్దతు ధర కల్పించాలి**

దేశంలోనే అత్యధిక స్థాయిలో తెలంగాణలో ఆయిల్ పామ్ పంట సాగవుతుందని, ఆయిల్ పామ్‌రైతులకు కనీస మద్దతు ధర లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇండోనేషియా, మలేషియా వంటి దేశాల్లో పెద్ద ఎత్తున ఈ పంట సాగవుతుందని, కానీ తెలంగాణలో కేసీఆర్ సర్కార్ ఇచ్చిన సబ్సిడీలు, ప్రోత్సాహం వల్ల పెద్ద ఎత్తున ఈ పంట సాగువుతుందని, తన పార్లమెంట్ పరిధిలో కూడా భారీగా ఈ పంట ఉందని, కానీ మద్దతు ధర లేకపోవడం వల్ల ఇబ్బందిపడుతున్నారని తెలిపారు.

**ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగించే ప్రసక్తేలేదు**

కృష్ణా నదిపై ఉన్న నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి సాగునీటి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం వల్ల తెలంగాణ సమాజానికి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందని, ఈ విషయంలో పునరాలోచన చేయాల్సిందేనని నామ డిమాండ్ చేశారు.తెలంగాణ సమస్యను పరిష్కరించి,తగు చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ ప్రజల హక్కులకు నష్టం కలిగించే ఏ అంశాన్ని అంగీకరించే ప్రసక్తేలేదని నామ స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తూ ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం,కష్టం కలిగే ప్రమాదం ఏర్పడిందని, ఈ విషయంలో బీఆర్ఎస్ ముందుండి పోరాడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులు కాపాడేందుకు క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ముందుకు పోతామని నామ లోక్‌సభలో ప్రకటించారు. 75 ఏళ్లలో జరగని అభివృద్ధిని కేసీఆర్ సర్కార్ 10 ఏళ్లలో చేసి, చూపించారని, వ్యవసాయాన్ని అగ్రగామిగా తీర్చి దిద్దారని అన్నారు. ఫలితంగా ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, ఆదాయాలు కూడా గణనీయంగా పెరిగాయన్నారు, మిషన్ భగీరథ పెట్టి, ఇంటింటికి తాగునీటిని అందించారని, కేంద్రం అదే పథకాన్ని కాపీ కొట్టిందన్నారు. జీడీపీ విషయంలో దేశంలో పరిస్థితి అంత ఆశాజనకంగా లేదన్నారు.అభివృద్ధిలో చైనా మేటిగా ఉందన్నారు.

**10 ఏళ్ల పోరాట ఫలితమే గిరిజన యూనివర్సిటీ**

విభజన చట్టంలో గిరిజన యూనివర్సిటీ గురించి ఉన్నా ఇంతకాలం ఇవ్వలేదని, 10 ఏళ్లుగా బీఆర్ఎస్ చేసిన పోరాటాల ఫలితంగా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటవుతుందని అన్నారు.ఇది కేసీఆర్ సర్కార్ సాధించిన ఘన విజయమన్నారు. దేశంలోనే తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధికి కేసీఆర్ సర్కార్ ఎంతో కృషి చేసిందని పేర్కొంటూ తన నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జాతీయ రహదారుల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. ఏది ఏమైనా దేశాభివృద్ధికి మనమంతా సమైఖ్యంగా ముందుకు సాగుదామని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# మధువిద్యాలయం లోఫేర్వెల్ డే కార్యక్రమం





**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మధు జూనియర్ కళాశాలలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల సెక్రటరీ మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ కళాశాల చాలాసార్లు రాష్ట్ర ఫలితాలు వచ్చాయని విద్యార్థులు క్రమశిక్షణ కలిగి మంచి ప్రవర్తన అలవాటు చేసుకుని సమాజం లోని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు మరియు మల్లెంపాటి రంజిత్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవాలని కోరారు. ఈ కళాశాలలో ఉన్న అన్ని సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు మరియు నర్మదా మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు చదువులో ఉన్న ఆసక్తిని సోపాలని వారు కార్యక్రమం అనంతరం విద్యార్థులచే కల్చర్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలోని ప్రిన్సిపాల్ రాంబాబు .సి బి ఎస్ ఈ ప్రిన్సిపాల్ డి.వి ఆర్ . చారి రాజేంద్రప్రసాద్ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా లైన్స్ క్లబ్




**వైరాసూర్యమేజర్ న్యూస్:** నిజమైన పేదవారికి సహాయం చేయాలి అనే ఆలోచనతో లయన్స్ క్లబ్ వైరా ముందుకెళుతుందని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. స్థానిక పాత బస్టాండ్ నందు రోడ్డు పక్కన నాలుగు చక్రాలు బండిపై కొబ్బరికాయలు అమ్ముకుంటూ ఎండ నుండి కాపాడుకోవడానికి సరైన సామాగ్రి, వసతి లేక ఇబ్బంది పడుతున్న వీధి వ్యాపారి సురభి మల్లేశ్వరరావు పరిస్థితి తెలుసుకొని వైస్ డిస్ట్రిక్ గవర్నర్ 2 నంబారు మధుసూదన్ రావు సహకారంతో ఎండ నుండి కాపాడుకునేందుకు వ్యాపారం కొనసాగించేందుకుగాను లయన్స్ క్లబ్ వారు ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగు పంపిణీ చేసిఇచ్చినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, కట్ల సురేష్ మిట్టపల్లి శ్రీనివాసరావు, రాయిపూడి వెంకటేష్ పెనుగొండ రిషి వర్మ తదితరులు పాల్గొనినారు.

# విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి



**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (5) :** మండల పరిధిలోని పెద్ద కోరుకున్న సబ్ స్టేషన్ లో సోమవారం మీడియా సమావేశంలో సబ్ స్టేషన్ విద్యుత్తు అసిస్టెంట్ ఇంజనీరు తిరుపతిరావు మాట్లాడుతూ, గృహజ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్లు ఉచితముగా పొందుటకు గాను విద్యుత్ వి ని యో గ దా రు లు మంగళవారం నుండి మీ ఇంటి వద్దకు వచ్చు మీటరు క్రీడలు బిల్లు కొట్టే వారికి మీ యొక్క రేషన్ కార్డు, ఆధార్ కార్డు వారికి చూపించి మీయొక్క ఇంటి విద్యుత్తు సర్వీస్ నెంబరు కు అనుసంధానం చేయుట కొరకు వారికి సహకరించి ప్రభుత్వ నుండి వచ్చే పథకం ద్వారా లబ్ధి ప్రతి ఒక్కరూ లబ్ధి పొందాలని పెద్ద కోరుకొండి సబ్ స్టేషన్ విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీరు తిరుపతిరావు ఓ ప్రకటనలో తెలిపారు.

# ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వైఖరి నిరసిస్తూ

*వైరా సీపీఐ ఎంఎల్ పార్టీ నిరసన ర్యాలీ*

**వైరాసూర్యమేజర్ న్యూస్:** ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వైఖరి నిరసిస్తూ సిపిఐ, ఎం,ఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, వై, పుల్లయ్య రౌడీషీటర్స్ అని ప్రకటిస్తూ అరెస్టు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ప్రజా జీవితంలో ప్రజలే ప్రాణంగా తమ ఉన్నతమైన చదువులు వదులుకొని సమసమాజమే ధ్యేయంగా సిపిఐ ఎం,ఎల్ మాస్ లైన్ లో ఈ వ్యవస్థ మార్పు కోసం నిరంతరం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్నటువంటి ఆవుల అశోక్ బండి పుల్లయ్య మరి కొంతమంది నాయకులను కావాలని అక్రమ కేసులు బనాయించి పోలీస్ కమిషనర్ మాట్లాడటం చాలా దుర్మార్గం అని దీన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు




కంకణాల అర్జున్ రావు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యవర్గ సభ్యులు. ఎలదండి. బాబు. పాశం. అప్పారావు. కుదురుపాక. దర్గయ్య. బండారు. భద్రయ్య. ఎస్.కే జానీ.ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసరావు. పి ఓ డబ్ల్యు. వైరా డివిజన్ కార్యదర్శి నూనవత్. నీల. వైరా మండల కార్యవర్గ సభ్యులు. బర్ల .ప్రతాప్ పాల్గొన్నారు.

# పొంగులేటి వారి ఆహ్వానం




**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (5) :** మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి తనయుడు వివాహ లగ్నపత్రికను మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు దర్నాసి బాలరాజు ఆధ్వర్యంలో మీడియా సోదరులకు లగ్న పత్రికను, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ డీ సీ సీ బీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ మువ్వా విజయబాబు ప్రధాన అనుచరులు, మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్, మట్టూరి జనార్ధన్ లు సోమవారం మీడియా సోదరులకు వారి వివాహ లగ్న పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ధర్నాసి బాలరాజు, తోటి మీడియా సోదరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి



*– చావా రవి (టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)*

**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మండలం లోని ఉన్నత పాఠశాల లు మరియు అన్ని గురుకుల పాఠశాల లను సందర్శించి న టి యస్ యు టి యఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి ప్రభుత్వ పాఠశాల లో మరియు గురుకుల పాఠశాలలో కాళీ గా ఉన్న ఉపాధ్యాయ పోస్టు లను భర్తీ చేయాలని బదిలీలు ప్రమోషన్ లు చేపట్టాలని అప్గ్రేడ్ అయున భాషా పండితులు మరియు వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను అర్హత ఉన్న



ఉపాధ్యాయులకు ఇవ్వాలని నూతనంగా ఏర్పడే ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని పెండింగ్ లో ఉన్న బిల్లులను త్వరగా ఇవ్వాలని పి ఆర్ సి కాలయాపన లేకుండా ఇవ్వాలని గురుకుల పాఠశాలలో రకరకాల పేర్లతో ఇవ్వబడే కాంట్రాక్టు , గెస్ట్, అవుట్ సోర్సింగ్ గా ఉన్న అన్ని పోష్టు లను రెగ్యులర్ చేయాలని అన్ని గురుకుల పాఠశాలలో ఓకే సమయం ఉండాలని మరియు ఓకే వేతనం ఉండాలని కేర్ టేకర్ పోష్టు లను ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు ఎ నెల కి ఆనెల ఇవ్వాలని పాఠశాల లో పనిచేస్తున్న స్వచ్ఛ కార్మికులకు వేతనాలు ప్రభుత్వమే ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుధాకర్ మండల అధ్యక్షుడు బోగ్గుల శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి జి రామక్రిష్ణ పాల్గొన్నారు.

# మందపాటి ముత్తారెడ్డికి సండ్ర నివాళి



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని నారాయణపురం గ్రామానికి చెందిన గంగారం పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు మందపాటి వెంకటరెడ్డి తండ్రి ,మందపాటి ముత్తారెడ్డి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న సండ్ర సోమవారం నారాయణపురంలోని వారి నివాసంలో చేరుకుని ముత్తారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘట్టించి నివాళులర్పించారు. అనంతరం వెంకట రెడ్డిని పరామర్శించి, ఓదార్చారు. సండ్ర వెంట సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, శీలపురెడ్డి హరికృష్ణా రెడ్డి, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు తుంబూరు కృష్ణారెడ్డి, తాజా, మాజీ సర్పంచ్ దేశీరెడ్డి రంగారెడ్డి, రామిరెడ్డి, దామెర్ల రామారావు, జుజ్జూరు జగన్మోహన్ రెడ్డి, గోపి సురేష్, తిప్పర్తి ఈశ్వర్, యలమంచి ఉమామహేశ్వరావు, బాలకృష్ణారెడ్డి, మొరంపూడి ప్రభాకర్, సంజీవ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డా శంకరరావు, చాంద్ పాషా తదితరులున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పెన్షనర్ల సమస్యలు పరిష్కారం

***- సత్తుపల్లిలో పెన్షనర్ల దినోత్సవం***

***- జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య***



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** గత పదేళ్ళపాటు పెన్షనర్ల సమస్యలేవి పరిష్కారం కాలేదని,కనీసం సమస్యలు చెప్పుకునే అవకాశం కలగలేదని,కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెన్షనర్ల సమస్యలు చెప్పుకో గలుగుతున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిష్కారమవుతయనే నమ్మకం కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య అన్నారు. సోమవారం సత్తుపల్లి లోని సంఘ భవనంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం కేశవరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఈ సంఘం పెద్ద సంఘంగా ఆవిర్భవించి, అనేక సమస్యలను పరిష్కరించిందన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ,సత్తుపల్లి యూనిట్ నాయకులు కేశవరెడ్డి, బద్రుద్దీన్,చెంచిరెడ్డి, రామిశెట్టి సుబ్బారావు, మధుసూదనరాజు,ప్రకాశరావు,అద్దంకి వెంకటరత్నం, జి.కృష్ణయ్య,సాంబశివరెడ్డి, బి.దాసు,వాణి,కమలకుమారి తో పాటు జిల్లా,రాష్ట్ర నాయకులు కళ్యాణం కృష్ణయ్య,చెంచిరెడ్డి, సుబ్బయ్య,రఘుపతి రెడ్డి, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో అధికారులు ముందుండాలి..




**– ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో అధికారులు ముందుండాలని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ సోయం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ మండలంలో పనిచేస్తున్న పలు శాఖల అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు వివరించారు ఈ క్రమంలోనే మండలంలో పనిచేస్తున్న వైద్యాధికారులు శాఖపరమైన కార్యక్రమాలను వివరిస్తుండగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



కలుగజేసుకొని ప్రభుత్వం ఆరోగ్య శాఖలో ప్రజల కోసం ఏర్పాటుచేసిన పలు ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంలో వైద్యాధికారులు విఫలమయ్యారని ఆగ్రహ వ్యక్తం చేశారు ఈ దిశలోనే మండలంలో తల సేమియా కేసులు ఎన్ని ఉన్నాయని వైద్యాధికారులను ప్రశ్నించగా జవాబు చెప్పకపోవడంపై ఆయన అసహనం



వ్యక్తం చేశారు అధికారులకు వారి శాఖలపై కూడా సరైన అవగాహన లేకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ అధికారులు ప్రజల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి కృషి చేయాలని కోరేరు అనంతరం ఇటీవల పదవి కాలం పూర్తి చేసుకున్న సర్పంచులను ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు ఎల్లిన రాఘవరావు, తహసిల్దార్ మహమ్మద్ ముజాహిద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, రావు గంగాధర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్, మందలపల్లి ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్, మండల నాయకులు చిన్న శెట్టి యుగంధర్, ఎర్ర వసంతరావు, ఎర్ర గొర్ల రాధాకృష్ణ, మడకం రాజేష్, యువ నాయకుడు కాసగాని ప్రసాద్, నాచారం ఎంపీటీసీ గూడపాటి వెంకటరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు..

# ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో సలీమ్, రాజేష్ కు సన్మానం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–స్థానిక సిహెచ్‌పిలో బెస్ట్ క్యాష్ మెమో అవార్డు అందుకున్న సలీం, ఔట్సోర్సింగ్ కార్మికుడు రాజేష్ ను ఐఎన్టీయూసీ ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పిట్ కమిటీ సమావేశంలో జెవి మాట్లాడుతూ కార్మికుల పక్షాన ఐఎన్‌టిసి కృషి చేస్తుందని, కార్మికులకున్న ఏ సమస్యలైనా తన దృష్టికి తీసుకువస్తే యజమాన్యంతో సంప్రదించి పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా సోమవారం నాడు జరగవలసిన జరగవలసిన ఫీట్ కమిటీ సమావేశం ఈనెల ఏడున జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నేతలు ఎస్ డి మహబూబ్, తోట వెంకటేశ్వర్లు, మైనింగ్ అండ్ క్వాలిటీ సూపర్వైజర్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల విచారణ జిఎం పరిధిలోనే చేపట్టాలి

**– టిబిజికెఎస్ రీజనల్ సెక్రటరీ కూసన వీరభద్రయ్య**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – మెడికల్ బోర్డు ద్వారా అన్ ఫిట్ అయిన ఉద్యోగుల స్థానంలో వారి పిల్లలకు కారుణ్య నియామకాల పత్రాలు అందజేసి విటిసి ఉత్తర్వులు జారీ ఆ ఏరియా జిఎం పరిధిలో నిర్వహించే ప్రక్రియ కొనసాగుతూ వస్తున్నది. దీనికి విరుద్ధంగా ప్రస్తుతం విటిసి ఉత్తర్వులు కోసం రవీంద్ర భారతికి ఆహ్వానించడాన్ని, కారుణ్య నియామక అభ్యర్థిని మాత్రమే విచారించే విధానాన్ని టిబిజికెఎస్ రీజనల్ సెక్రటరీ కూసన వీరభద్రయ్య పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రవీంద్రభారతిలో విచారణ కోసం ఖర్చుల నిమిత్తం రూ 1600 కేటాయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొత్తగూడెం నుండి హైద్రాబాద్‌కు మినమ్ మనిషికి రాను పోను ఖర్చులు రూ. 1200 ఇద్దరికీ రూ. 2400 అవుతాయి అందువల్ల రూ. 1600 నుండి రూ. 2500 వరకు పెంచాలని డిమాండ్ చేశారు. పూర్వ పద్ధతి ప్రకారం ఈ కారుణ్య నియామకాల విచారణ ప్రక్రియను ఆ ఏరియా జిఎం పరిధిలోనే నిర్వహించాలని కోరారు. అదే విధముగా నియామక అర్హత సాధించిన 146 జూనియర్ అసిస్టెంట్ నియామకాల ఉత్తర్వులు కాలయాపన చేసి ఇప్పుడు ఉత్తర్వులు ఇవ్వడం అయిపోయిన పెళ్ళికి బాజాలు చందంగా ఉంది ఎఐటియుసి, ఐఎన్‌టియుసి యూనియన్ల పరిస్థితి. 2023 డిసెంబర్ 19వ తేదీ నుండి 2024 ఫిబ్రవరి 4 తేదీ వరకు కాలానికి జీతంతో కూడిన సెలవుగా పరిగణించి వారికి వేతనాన్ని ఇవ్వవలసిందిగా కూసన డిమాండ్ చేశారు.

## పోలీస్ చెక్ పోస్టుకు బైక్ డీ- యువకుడి మృతి



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – ఓ యువకుడు బైక్ పై అతివేగముగా దూసుకు వెళ్లి పోలీస్ చెక్ పోస్టును ఢీకొని మృతి చెందిన సంఘటన సోమవారం భద్రాచలం పట్టణంలో చోటుచేసుకుంది. భద్రాచలంచర్ల రోడ్డు లో కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ట్రాఫిక్ పోలీసులు చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఓ యువకుడు అతి వేగంగా బైకు నడుపుతూ కొత్త కూరగాయల మార్కెట్



సెంటర్ నందు ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ కు బైక్ ఢీ కొట్టి అటు నుండి ఎదురుగా నడుచుకుంటూ వస్తున్న ఓ మహిళను ఢీ కొట్టడంతో ఆమెకు రెండు కాళ్లు విరిగాయి. బైక్‌పై వేగంగా దూసుకెళ్లిన ఆ యువకుడు మృతి చెందాడు. మహిళను హుటాహుటిన వైద్యం నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రాంతంలో అనేకసార్లు ప్రమాదాలు జరిగాయని అధికారులు పట్టించుకోవడంలేదని ప్రస్తుతానికి పోలీస్ చెక్ పోస్ట్ ఉపయోగించడం లేదు.. కనుక దీనివ దీనితో ప్రమాదాల చోటు చేసుకుంటున్నాయని ఈ చెక్ పోస్ట్ ని వినియోగంలోకి తీసుకోవాలని లేదా ఎత్తివేయాలని ప్రజలు కోరుతున్నారు.... వివరాలు తెలియవలసి ఉంది..

## సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ (ప్రజాపంథా).నాయకుల ను వెంటనే విడుదల చేయాలి.

**-నిమ్మల రాంబాబు.**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– సిపిఐ ఎంఎల్–మాస్ లైన్ (ప్రజాపంథా).నాయకుల ను వెంటనే విడుదల చేయాలని నిమ్మల రాంబాబు డిమాండ్ చేసారు. పాల్వంచ లో సిపిఐ ఎంఎల్– మాస్ లైన్(ప్రజాపంథా) పార్టీ కార్యాలయం లో జరిగిన ముఖ్యల సమావేశంలో రాంబాబు మాట్లాడారు . మార్చినెల 3 న ఖమ్మంలో జరిగే మూడు విప్లవ పార్టీల విలీన సభ ను జయప్రదం చేయాలని, ఖమ్మం లో ప్రసారం చేస్తున్న పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తల పై హోటల్ యజమాని అనవసరంగా గొడవ పడి ,ధాడి చేసి కొట్టరన్నారు.పార్టీ నాయకులు వెళ్లి గొడవ జరిగిన విషయాన్ని అడిగినందుకు హోటల్ యజమాని మళ్ళీ వ్యంగ్యంగా, హేళన చేస్తూ మాట్లాడినందున ఇది సరికాదని నాయకత్వం హెచ్చరించారన్నారు.పార్టీ ప్రచారాన్ని అడ్డుకోవాలని కుట్ర తో పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు.ఆవుల అశోక్, సి వై పుల్లయ్య. తదితరుల పై కేసులు పెట్టి రిమాండ్ చేయడం జరిగిందని, వారిని వెంటనే విడుదల చేయాలని.,వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో పాల్వంచ పట్టణ నాయకులు.రాం శ్రీనివాస్, పగిడిపల్లి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఉద్యోగం.



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – టేకులపల్లి మండల పరిధిలోని గరిక నాగులు,రాజమ్మల చిన్న కోడలు రేణుక ,భర్త కృష్ణ భద్రాద్రి కొత్తగూడెం మెడికల్ కాలేజ్లో ఎంపిక కావడం భర్త తో పాటు కుటుంబ సభ్యులకు ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించినట్లు సోమవారం తెలిపారు. వైరా మం॥ తాటిపుడి గ్రామానికి చెందిన. బొజ్జగాని పుల్లయ్య, నాగమటి, దంపతులకు ముగ్గురు సంతానంలో పెద్దకుమార్తె రేణుక భద్రాద్రి జోన్లో 30వ ర్యాంకు ,ఎస్ టి లో రెండవ ర్యాంకు సాధించి నందుకు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తల్లి,దండ్రుల కృషి భర్త ప్రోత్సాహం మరిచి పోలేనిది రేణుక తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులు , గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి





- కార్మికులను కలుసుకుందాం- వారి సమస్యలను తెలుసుకుందాం
- కొత్తగూడెం డిపోలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వీరాంజనేయులు, గడ్డం లింగమూర్తిలు డిమాండ్ చేశారు. కార్మికులను కలుసుకుందాం- వారి సమస్యలను తెలుసుకుందాం అనే కార్యక్రమంలో బాగంగా సోమవారం ఎస్డబ్ల్యుఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు కొత్తగూడెం డిపోకు చేరుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక ప్రభుత్వం గద్దె దింపి కార్మిక సంక్షేమం తమ విధానమని ప్రణాళికలో ప్రకటించిన ప్రభుత్వం అధికారం రావడం వల్ల ఆర్టీసీ కార్మికులు సంతోషంగా ఉన్నారు. కొత్తగూడెం డిపోకు విచ్చేసిన ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులుకి,రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తికి, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాణాల రాంబాబుకి, పిట్టల సుధాకర్ కి కొత్తగూడెం డిపో ఆర్టీసీ కార్మికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు ఆర్టీసీ కార్మికుల నుంచి వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వీకరించారు. ప్రధానంగా ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఆర్టీసీ కార్మిక సంఘాలు లేకపోవడంతో ఆర్టీసీ యాజమాన్యం కార్మికులపై విపరీతమైన పనిభారాలు పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యారేజీలో సరిపడా సిబ్బంది లేరని, స్పేర్స్ టూల్స్ సప్లై లేకపోవడంతో గ్యారేజీ కార్మికులపై విపరీతమైన పని భారం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేసినారు. కొత్తగూడెం డిపోలో కండక్టర్స్, డ్రైవర్స్ స్పెషల్ ఆఫ్ డ్యూటీలు లేకపోవడం వల్ల ప్రతిరోజు సుమారుగా 14, 15 గంటల వరకు డ్యూటీ చేసి తెల్లారి మళ్లీ డ్యూటీ కి రావడం కష్టంగా ఉంది అని అన్నారు. ముఖ్యంగా ఇల్లందు, ఖమ్మం సర్వీస్ లను స్పెషల్ ఆఫ్ డ్యూటీలు చేయాలని, భద్రాచలం, ఖమ్మం, రాజమండ్రి డ్యూటీ ల కిలోమీటర్లు తగ్గించాలని వారు ఆవేదనతో రాష్ట్ర నాయకత్వానికి చెప్పడం జరిగింది. పిల్లల చదువుల కొరకు, పెళ్లిళ్ల కొరకు ఆర్టీసీ ఉద్యోగుల పొదుపు మరియు పరపతి సహకార సంఘం(సిసిఎస్) నుండి లోన్లకు అప్లై చేసుకున్న వచ్చే అవకాశం లేదని వెంటనే సిసిఎస్ లోన్లు మంజూరు చేయాలని ఆర్థిక భారంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసినారు. పెరిగిన నిత్య అవసరాల సరుకుల ధరల భారంతో కుటుంబ భారాన్ని మోయలేక ఇబ్బంది పడుతున్నామని తమకు వెంటనే వేతన సవరణలు చేయాలని కోరినారు. కొత్తగూడెం డిపో కార్మికులు ఆవేదనతో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకత్వానికి తెలియజేసినారు. మీ నుండి సేకరించిన సమస్యలను యాజమాన్యం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని తెలియజేశారు. తరువాత డిపో మేనేజర్ ని కలిసి వారు వచ్చిన విషయాన్ని తెలియజేసినారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆఫీస్ నందు ఫిబ్రవరి 16 తారీకు దేశ వ్యాప్త సమ్మె గురించి రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు కార్మికులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిపో ఎస్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఇసనపల్లి శామ్యూల్, వి.జాకబ్, ఎస్డబ్ల్యుఎఫ్ సీనియర్ నాయకులు ఈ.వీలు వై.ఎన్.రావు జానిమీయ, కేఎస్.రావు, శివరామకృష్ణ,రాములు, జిఎస్.రెడ్డి, బి.ఎన్‌రావు, నూర్జాన్ బి, రాజ్యలక్ష్మి, షైనాజ్ ఫర్వీన్ కరుణ, ఎంఎస్.లత, ఆర్‌వివిఎల్ఓ, యాకోబు, బివిఎస్.కుమార్, సైదులు, సోమయ్య కొత్తగూడెం సిఐటియు నాయకులు వీరన్న, భూక్యా రమేష్... పాల్గొన్నారు.

## ఐఎఫ్టియులో 45 మంది హమాలీల కార్మికులచేరిక.



ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్) – ఇల్లందు సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) టిఆర్‌ఎస్‌కెవి నుండి తిరిగి మాతృసంస్థ ఐఎఫ్టియులో 45 మంది హమాలీలు కార్మికులు చేరరని, వారిని సాధారణంగా ఆహ్వానించిన ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆధ్వర్యంలో సోమవారం వారిని ఐఎఫ్టియులోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర లో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిందని, అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని, భారత్ వెలిగిపోతుంది అచ్చా దిన్ ఆయేగా విశ్వగురు ఆత్మ నిర్బర్ భారత్ మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చినప్పటికీ హామీ లు ఏమి అమలు కాలేదని అన్నారు. దేశంలో రైతులు కార్మికులు ప్రజలు మోడీ విధానాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాపిత సమ్మెలో గ్రామీణ సడక్ బందు పారిశ్రామిక బందులో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు వారు పిలుపునిచ్చారు. ఇల్లందులో పట్టణంలోని వ్యాపారస్తుల వద్ద జిసిసి గోడంలో పని చేస్తున్న కష్టజీవులు హమాలీలు ఐఎఫ్ టి లో చేరటంతో వారికి న్యాయం జరుగుతుందన్నారు.నిరంతరం కార్మికుల సమస్యలపట్ల ఐఎఫ్ టి యు నిరంతరం పోరాడుతుందని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. గతంలో ఈ కార్మికులు టిఆర్ఎస్ లో చేరారని తిరిగి ఐఎఫ్టియులో చేరటం శుభ పరిణామం అన్నారు.కార్మికులంతా యూనియన్ ఆధ్వర్యంలో ఐక్యంగా తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, నాయుని రాజు, పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, అజ్మీర బిచ్చ, రేస్ బోస్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి,నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, పాయం వెంకన్న, వేముల గురునాథం, మల్సూరు,నిమ్మల రాంబాబు, శాంతయ్య,గోపాలరావు, సతీష్, రాజశేఖర్ , చేరిన హమాలి కార్మికుల నాయకులు సంపత్ బొల్లి రవి, సీతారాములు,రామారావు, సందీప్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్వాస తీర్మానం వీగిపోవడానికి పోలీస్ ప్రొటెక్షన్ తీసుకోక పోవడమే కారణమా!?







ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – జనవరి 5 ఉదయం రెండు గంటలకు గోవా నుండి వచ్చిన మునిసిపల్ రెబల్ కౌన్సిలర్లు హైకోర్టు ఆదేశాలతో ఎస్పీ, డిఎస్పి, సిఐ లకు సమాచారమిచ్చి పోలీస్ ప్రొటెక్షన్ తో స్థానిక పోలీస్ స్టేషన్లోనూ లేక మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలోనూ పోలీస్ బందోబస్తు నడుమ పోలీస్ ప్రొటెక్షన్ తీసుకొని ఉంటే నేడు అవిశ్వాస తీర్మానం నెగ్గి ఉండేదని రెబల్ కౌన్సిలర్లు భావిస్తుండటం కొసమెరుపుగా కనబడుతుంది. ఇక వివరాల్లోకి వెళితే ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సుమారు రెండు మూడు కోట్లు ఇప్పటికే ఖర్చు చేసిన బంగారాజు ఆధ్వర్యంలో గోవా ట్రిప్పులు చేస్తూ గత రెండు సంవత్సరాలుగా విశ్వ ప్రయత్నం చేస్తున్న రెబల్ కౌన్సిలర్ లకు హై కోర్టు పుణ్యమా అని పోలీస్ ప్రొటెక్షన్ తో చిట్ట చివరిగా జనవరి ఐదున ఇల్లందు మున్సిపల్ కౌన్సిల్లో అవిశ్వాస తీర్మానానికి నోటీసులు వచ్చాయి. ఈ సందర్భంగా 15 మంది రెబల్ కౌన్సిలర్లు గోవా నుండి రాగా మరో ఇద్దరు 17వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా అజ్మీర్ టూర్ లో ఉండడంతో సమయానికి చేరుకోలేకపోయాడు. 8వ వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమా ఇల్లందులోనే ఉండడంతో గోవా నుండి వచ్చిన రెబల్ కౌన్సిలర్ తో మడతరమ కలిసిపోయింది . దీంతో 16 మంది ఉన్నారు. కోరం పూర్తి కావడానికి 17 మంది కావలసి ఉండడంతో 17వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా రావాల్సి ఉండగా సమయానికి చేరుకోలేకపోయాడు. గోవా నుండి వచ్చిన 15 మంది మడతరమతో మొత్తం 16 మంది మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న పెన్షనర్ భవ న్లో ఉదయం రెండు గంటల సమయానికి చేరుకొని షెల్టర్ తీసుకున్నారు. ఉదయం 10 గంటలకల్లా అవిశ్వాస తీర్మానానికి ఓటు వేసేందుకు బయలుదేరిన రెబల్ కౌన్సిలర్లలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావును కాంగ్రెస్ వాదులు లాక్కొని కార్లోకి ఎక్కించి తీసుకుపోయారని,మరో సిపిఐ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్ను సిపిఐ పార్టీ వారు అవిశ్వాసానికి ఓటు వేయకుండా తీసుకొని వెళ్ళారని సమాచారం. అవిశ్వాస తీర్మానానికి 18 మంది రెబల్ కౌన్సిల్లో హాజరు కావాల్సి ఉండగా 15 మంది రెబల్ కౌన్సిలర్లు మాత్రమే మున్సిపల్ కార్యాలయంలో హాజరయ్యారు. దీంతో కోరం పూర్తి కాలేదు. సమయం వచ్చినప్పుడు కి రెబల్ కౌన్సిలర్ రాకపోవడంతో, కోరం పూర్తి కాకపోవడంతో ఆర్డీవో అధికారి మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు ప్రకటించారు. దీంతో అవిశ్వాస తీర్మాన రసవత్తర ఘట్టం ముగిసిపోయింది. అవిశ్వాస తీర్మానం సమయంలో జరిగిన సంఘటనపై రెబల్ కౌన్సిలర్లు తీసుకునే చర్యలు ఏ విదంగా ఉండబోతాయన్నది వేచి చూడాల్సిందే. ఈలోగా పుణ్యకాలం కాస్త గడిచి మున్సిపల్ పాలకవర్గ సమయం ముగిసిపోయి ఎన్నికల కోడ్ సైతం వస్తుందో ఏమో వేసి చూడాల్సిందే మరి.



# ప్రజావాణి లో దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు



**–అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు**

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డి ఆర్ ఓ రవీంద్రనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, డిఆర్వో దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా షెడ్యూల్ కులం చెందిన ఈ విజయలక్ష్మి, టి. కొమురయ్య, కే. విజయ, కే. రమణ కులవృత్తిపై ఆధార పడి జీవిస్తున్నామని రుణము మంజూరు



చేయవలసిందిగా కోరి దరఖాస్తును ఈ డి ఎస్ సి కార్పొరేషన్ కు ఎండార్స్ మెంట్ చేశారు. ఇర్పా సీతారత్నం తండ్రి పాపారావు, కొయ్యూరు గ్రామం, సర్వే చేసిన పోడు భూమికి పట్టా మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేయడం జరిగిందని, తన ఆధార్ నంబర్ తీసుకున్నారని, పలుమార్లు గ్రామ అధికారిని అడగగా నీ పేరు నమోదు చేసాము పట్టా వస్తుంది అన్నారు గానీ ఇంత వరకు రాలేదని, పట్టా మంజూరు చేయగలరని కోరిన దరఖాస్తును కలెక్టరేట్ ఈ పర్యవేక్షకునికి ఎండార్స్మెంట్ చేశారు. జే సరోజిని దమ్మపేట గ్రామం నివాసి తనకు అకినేపల్లి గ్రామ రెవెన్యూ రికార్డు పరిధిలో సర్వేనెంబర్ 713/24 లో రెండు గుంటలు, 713/27 లో మూడు గుంటలు వ్యవసాయ భూమి కలదని, ఇట్టి భూమిలో చుట్టూ 50 టేకు మొక్కలు నాటినామని అవి నరికించుకొనుటకు అనుమతి ఇప్పించగలరని కోరిన దరఖాస్తును డి ఫ్ ఓ ఎండాస్మెంట్ చేసారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ కుట్రలను తిప్పి కొట్టి ఉద్యమాలకు సిద్ధం కావాలి



**– కార్పొరేట్ గ్రూపుల అవసరాలకు అనుగుణంగా చట్టాలను సవరిస్తున్నారు**
**– ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం కావాలి**
**– కేంద్రం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుంది**
**– సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. సోమవారం పినపాక మండలం ఈ. బయ్యారం క్రాస్ రోడ్ లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో నట్టి శంకరయ్య అధ్యక్షతన కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య హాజరై మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే, రక్షణ, విద్యుత్ తో పాటు పలు ప్రభుత్వ రంగ సంస్థలను, పబ్లిక్ సర్వీస్ లను ప్రైవేటు పరం చేయాలని చూస్తుందని ఇది సరైన పద్ధతి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. అలాగే ఉద్యోగాల్లో కాంట్రాక్టు పద్ధతి రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు. ధరల పెరుగుదల అరికట్టి ఆహార వస్తువులు నిత్యవసర వస్తువులపై జీఎస్టీని ఉపసంహరించుకుని పెట్రోల్,డీజిల్,కిరోసిన్, వంట గ్యాస్ లపై ఎక్సైజ్ సుంకం తగ్గించి ప్రజలను ఆదుకోవాల న్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర మోడీ ప్రభుత్వం తిరిగి రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను మోసం చేసే కుట్ర పన్నుతుందని ఈ కుట్రలను తిప్పి కొట్టి ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్మికలోకానికి పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. దేశంలోని ఖనిజ సంపదను, వ్యవసాయాన్ని, పరిశ్రమలను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ గ్రూపులకు అప్పగిస్తున్నారని, ఈ కార్పొరేట్ గ్రూపుల అవసరాలకు అనుగుణంగా చట్టాలను సవరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ చర్యలను ప్రశ్నిస్తున్న వారిపై పోలీసు కేసులతో వేధిస్తున్నారని, వ్యక్తులు, రాష్ట్రాల ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. మోదీ హయాంలో అంబానీలు, అదానీలు ప్రపంచంలోనే అత్యంత సంపన్నుల జాబితాలో చోటు దక్కించుకున్నారని, పేద రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగంలోని కార్మికులను అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న, నట్టి శంకరయ్య, మండల కమిటీ సభ్యులు దుబ్బా గోవర్ధన్, మడివి రమేష్,జోగయ్య,కారం రమేష్, బొగ్గం శంకర్, నూపా వాసు, కురసం లక్ష్మయ్య,బాడిస నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట ఎమ్మెల్యే జారేను కలిసిన ఎండి.రజాక్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) –సింగరేణి గుర్తింపు కార్మిక సంఘము ఎన్నికల్లో ఐఎన్టియుసి కార్మిక సంఘం విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణను ఐఎన్టీయుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ రాజాక్ కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా రజాక్ మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘము ఎన్నికల సమయంలో కార్మికులతో మమేకమై ప్రతిరోజు మీటింగ్ లలో పాల్గొన్నారని తెలిపారు. సింగరేణిలో గుర్తింపు కార్మికుల సంఘము ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు 6 గ్యారెంటీ పథకంలను ప్రవేశపెట్టినది, వాటిని అమలు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎంతో కాలంగా ఏదురుచుస్తున్న సింగరేణి కార్మికుల కోరికలను త్వరితగతిన కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐఎన్టీయుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ రాజాక్ ఎమ్మెల్యే జారే ఆదినారాయణను కోరారు.

## మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం, చట్ట ప్రకారం నేరం

**– రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**
**– రోడ్డు నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి....**
**– ఎస్ఐ కె నరేష్**

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్న్యూస్) – కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎస్ఐ కె.నరేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశానుసారం ఆదివారం రోజు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 15 నుంచి ఈ నెల 14 వరకు నిర్వహిస్తున్న సందర్భంగా ప్రమాదాల నివారణ గురించి ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు గురించి తెలిపారు, మద్యం సేవించి వాహనాలు మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీగా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు. జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.



# పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ఎఫ్ఎల్సి ప్రక్రియ





వ

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – పారదర్శకంగా ఈ.వి.ఎం. యంత్రాల ఎఫ్.ఎల్.సి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం, అలాగే లక్ష్మీ దేవిపల్లి మండలంలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్‌రూమ్, ఈవిఎం, వి.వి ఫ్యాట్ గోదామును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఫిబ్రవరి 5వ తేదీ నుండి 15 వ తేదీ వరకు వివిద రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వీడియో గ్రఫీ, సిసి కెమెరాల మధ్య ఫస్ట్ లెవెల్ చెక్ (ఎఫ్ఎల్.సి) ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించ నున్నట్లు చెప్పారు. ఈ.వి.ఎం. యంత్రాలను ఎఫ్.ఎల్.సి(ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయంలో ఈ.వీ.ఎం యంత్రాల ఫస్ట్ లెవెల్




చెకింగ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. భారత ఎన్నికల సంఘం మన జిల్లాకు 1588 బ్యాలెట్ యూనిట్లు, 1424 కంట్రోల్ యూనిట్లు, 1683 వి.వి.ప్యాట్ యంత్రాలు కేటాయించినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఈవిఎం పనితీరు ప్రక్రియను పరిశీలించడానికి మొదటి దశ పరిశీలన అత్యంత ముఖ్యమని చెప్పారు. పనితీరు పరిశీలించడం జరుగుతుందని, ఈ.వి.ఎం ఎఫ్.ఎల్.సి నిర్వహణపై ముందస్తుగా అన్ని రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలకు సమాచారం అందించి ఆహ్వానించినట్లు కలెక్టర్ తెలిపారు. నేటి నుండి ఫిబ్రవరి 15 తేదీ వరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈ.వి.ఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ.వీ.ఎం యంత్రాల వినియోగంపై ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ.వీ.ఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ముగిసిన తర్వాత మాక్ పోలింగ్ నిర్వహిస్తామని, అప్పుడు కంట్రోల్ యూనిట్‌లో వచ్చిన ఓట్లు వి.వి పాట్ స్లిప్పులతో పరిశీలిస్తామని అన్నారు. ఎక్కడైనా లోపాలుంటే అలాంటి ఈ వి ఎంలు ఎన్నికల సంగ మార్గదర్శకాల మేరకు వాపసు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకు ముందు వివి ఫ్యాట్, ఈ వి ఎం గోదాములో ఈ.వి.ఎం యంత్రాలను, గోదాం సీల్, సిసి కెమెరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఎన్నికల విభాగం తహసీల్దార్ దారా ప్రసాద్, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, నాయబ్ తహసీల్దార్ రంగాప్రసాద్, ఈ.సి.ఐ.ఎల్. ఇంజనీర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఎలక్షన్ సిబ్బంది నవీన్, అశోక్, వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## దొంగతనం కేసులో జైలు శిక్ష

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – దొంగతనం కేసులో ఒక సంవత్సరం శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ. సుచరిత సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి.... చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డు కాలనీలో నివసిస్తున్న భూక్య హేమ్లి 223 ఏప్రిల్ 17న రాత్రి తన కుమారుడు సర్వారంలో నివసిస్తుండగా కుమారుడి ఇంటికి వెళ్లి తెల్లవారి ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో బీరువా తాళం పగలగొట్టి బంగారు కమ్మలు, బుట్టాలు, చెంప చారలు ఒక తులము, నల్లపూసల గొలుసు ఒక తులం మొత్తం రెండు తులాలు, 50 వేల విలువ చేసే బంగారు ఆభరణాలు కనిపించలేదని చుంచుపల్లి పోలీసు వారికి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కే సుమన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కారేపల్లి మండలం మాధారం చెందిన పూనె%శీ% రాజు దొంగిలించాడని నిర్ధారించి అతని వద్ద బంగారు ఆభరణాలు రికవరీ చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశాడు. ఆరుగురు సాక్షులు విచారించిన అనంతరం పూణేం రాజు పై అభియోగము రుజువు కాగా,ఒక సంవత్సరము కారాగార శిక్ష విస్తూ తీర్పు చెప్పారు. ఏపీపిఓ విశ్వశాంతి ప్రాసీక్యూషన్ నిర్వహించారు.లైజాన్ ఆఫీసర్ హరి గోపాల్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ బానోతు రామకృష్ణ సహకరించారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటుహక్కు ఒక్కరోజే గడువు

### – పట్టభద్రులు ఓటరుగా నమోదు కావాలి
### – జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) –వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో ఓటు హక్కు నమోదుకు ఒకరోజు మాత్రమే అవకాశం ఉందని, ఇంకనూ నమోదు కాని పట్టభద్రులు ఓటరుగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీ పట్టభద్రుల నమోదుకు చివరి తేదీ అని చెప్పారు. గతంలో పట్ట భద్రుల ఓటు హక్కు కలిగిన వారు కూడా మరల పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. పట్ట భద్రుల ఓటరు నమోదుకు 1.11.2020 కంటే ముందు పట్టభద్రులైన వారు మాత్రమే అర్హులని చెప్పారు. పట్టబద్రుల ఓటరు నమోదుకు ఓటర్ గుర్తింపు కార్డు (ఎపిక్ నెంబర్), ఆధార్ కార్డు, పాస్ ఫోటో, డిగ్రీ లేదా డిప్లమో లేదా తత్సమాన పరిక్షలో ఉత్తీర్ణత సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, ఈ మెయిల్ ఐడి కలిగి ఉండాలని చెప్పారు. నమోదుకు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ ద్వారా కానీ రెండు విధాలుగా చేసుకోవచ్చునని చెప్పారు. ఆన్లైన్ ద్వారా నమోదుకు https://ceotelangana.nic.in/Mlc2024.html వెబ్సైట్ లో నమోదు కావాలని ఆమె చెప్పారు. ఆఫ్ లైన్ నమోదుకు అప్లికేషన్ ఫామ్ 18తో పాటు పైన పేర్కొన్న పత్రాలు జిరాక్స్ కాపీ జత చేసి అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లోనూ, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డిఓ కార్యాలయాల్లో అందచేయొచ్చునని చెప్పారు. ఇంతకు ముందు నమోదు చేసుకున్న పట్ట భద్రులు మరల ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 5వ తేదీ వరకు 29983 మంది నమోదయ్యారని చెప్పారు.



## ఇల్లెందుకు చేరిన ఆర్టీసీ బస్సు డిపో రాష్ట్ర జాతను స్వాగతించిన సిఐటియు.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్ డిపోలలో జాత నిర్వహిస్తూ కార్మికులను కలుసుకుందాం సమస్యలను తెలుసుకుందాం అనే నినాదంతో బయలుదేరిన రాష్ట్ర జాత సోమవారం ఇల్లందు బస్ డిపోకు చేరడంతో ఇల్లందు సిఐటియు ఆ బృందాన్ని స్వాగతించింది. ఈ జాతా బృందంలో ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి, రీజనల్ అధ్యక్ష కార్యదర్శులు డి రాంబాబు, పిట్టల సుధాకర్‌లు ఉన్నారు. జాతా బృందానికి ఇల్లందు బస్ డిపో బ్రాంచి కన్వీనర్ జే ఉపేంద్ర చారి, బ్రాంచి నాయకులు మసీరుద్దీన్ పిలక్ష్మణ్ రావు, టి సత్యనారాయణ, ఎస్డి అలీ అంజయ్య భిక్షమయ్య వెంకటయ్య సిఐటియు భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ ఇల్లందుకన్వీనర్ తాళ్లూరి కృష్ణ డిపో కార్మికులు జాతా బృందానికి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం బస్ డిపో కలియ తిరిగి కార్మికులను వ్యక్తిగతంగా కలసి సమస్యలు తెలుసుకున్నారు.అధికారులతో మౌలిక సదుపాయాల గురించి అప్పటికప్పుడే మాట్లాడారు.ముఖ్యమైన సమస్యలు డిపోకు డీజిల్ బంక్ లేకపోవడం, ఇతర ప్రధాన సమస్యలు సీ అండ్ ఎండీ దృష్టికి తీసుకెళతామని అన్నారు. ఇల్లందు డిపోలో త్రాగునీటి సమస్య తీర్చాలని సిబ్బందికి విశ్రాంతి గదులను ఏర్పాటు చేయాలని సైకిల్ స్టాండ్ నిర్మించాలని వోటిలను సకాలంలో చెల్లించాలని, సింగిల్ క్రు డ్యూటీలను స్పెషల్ ఆఫ్ డ్యూటీలుగా మార్చాలని ఇల్లందు డిపో ఇంచార్జీ మేనేజర్ వెంకటేశ్వరరావు కొత్తగూడెం కు వినతి పత్రం అందజేశారుఈ . సందర్భంగా వారు మాట్లాడుతూ 2013 కు సంబంధించిన బాండ్ డబ్బులు ఇప్పించాలని 2017, 21 కి సంబంధించిన వేతనం సవరణ జరపాలని, పెండింగ్లో ఉన్న 175 నెలల డీ ఏ లను ఇప్పించాలని, నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం ను వారు కోరారు.



## ప్రజాపంథా రాష్ట్ర నాయకుల పై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలి

**–చంద్ర అరుణ, గుమ్మడి నరసయ్య.**




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ప్రజాపంథా రాష్ట్ర నాయకులను రౌడీషీటర్ గా సంబోధించి ఆవుల అశోక్, సి.వై పుల్లయ్య మరో ఆరు మందిపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపించడం అప్రజాస్వామికమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, నాయిని రాజు, కె.సూర్యం, రామయ్య అన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేసారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపంథా పార్టీ ఆలిండియా విలీన మహాసభల సందర్భంగా ఖమ్మం పట్టణంలో వాల్ రైటింగ్ చేస్తున్న సందర్భంగా జరిగిన వివాదాన్ని ఆసరాగా తీసుకొని పూర్తి విషయాలను పరిశీలన చేయకుండా ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యం అయ్యే నాయకులను కక్షపూరితమైన ధోరణితో తప్పుడు కేసులు బనాయించి జైల్లో పెట్టడం సిపి సునీల్ దత్ వైఖరి సరైంది కాదని వారు విమర్శించారు. ప్రజా ఉద్యమకారులను అంతమొందించడమే లక్ష్యంగా ఉందన్నారు. గతంలో పూణెం లింగన్నను బూటకపు ఎన్కౌంటర్ చేసారని , నేడు ప్రజా ఉద్యమ నాయకులను తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించడం అంటే ఉద్యమకారుల పట్ల ఆయనకున్న కక్షపూరిత వైఖరి అర్థమవుతుందని వారు అన్నారు. తక్షణమే సిపి జరిగిన పూర్తి విషయాలను ఆధారంగా చేసుకొని సమీక్షించి ప్రజా ఉద్యమ నాయకుల పై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపి సునీల్ దత్ వైఖరికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న, జిల్లా నాయకులు యాకూబ్ షావలి,బుర్ర వెంకన్న ఆర్.బోసు,పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వీ,జర్పుల సుందర్, పెద్ద బోయిన సతీష్, గోపాలరావు చంద్రశేఖర్ గురునాథరావు,మల్లెల వెంకటేశ్వర్లు,శేషయ్య,రేసు సరిత తదితరులు పాల్గన్నారు.

# ప్రతి కార్మికుడు హక్కుల కోసం కదలాలి



**-దేశ వ్యాప్తంగా సమ్మె ను జయప్రదం చేయాలి.**

**-సిఐటియూ జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్.**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - ప్రతి కార్మికుడు హక్కుల కోసం కదలాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్ అన్నారు. ఫిబ్రవరి 16వ తేదీన కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో అన్ని రంగాల కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .సోమవారం కొత్తగూడెం పట్టణంలో ఉన్న పెట్రోల్ బంక్, ఆటో, షాప్ ఎంప్లాయ్ తదితర కార్మికుల వద్ద సమ్మె విజయవంతం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రూపు మీటింగుల్లో రమేష్ మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చటాల ను నాలుగు కోడ్ ల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాల రద్దు వల్ల కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు లాభాలు సమకూర్చటం కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక సంక్షేమంపై కార్మిక హక్కులపై దాడి చేస్తుందని విమర్శించారు కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ జరుగుతుందని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులు కర్షకుల హక్కుల పైన చేస్తున్న దాడి దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేస్తుందని పేర్కొన్నారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న నిర్మాణ రంగానికి తగిన సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని పేర్కొన్నారు నిర్మాణరంగ కార్మికుల్లో సంక్షేమ పథకాల అమలుకు ఏర్పాటు చేయబడిన సంక్షేమ బోర్డులను కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సిఐటియు పేర్కొన్నది. 1996 కేంద్ర చట్టాన్ని రక్షించుకోవాల్సిన అవసరం నిర్మాణంగా కార్మికులపై ఉందని గుర్తు చేశారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు . గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ద్వారా మోటార్ సైకిల్ పంపిణీ చేపడతామని వాగ్దానం చేసి అమలు చేయలేదని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మోటారు సైకిళ్ళు పంపిణీ పథకాన్ని ప్రారంభించాలని సిఐటియు డిమాండ్ చేసిందన్నారు. వెల్ఫేర్ బోర్డులో ఉన్న డబ్బును కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు పాల్గొనాలని అన్నారు. అన్ని రంగాల కార్మికులు పని కేంద్రాలతో పాటు నివాస ప్రాంతాల్లో సైతం కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని పిలుపునచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ , వివిధ రకాల రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# ముగిసిన రెజ్లింగ్ పోటీలు





**-విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన నాగా సీతారాములు**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెంలో జరిగిన జిల్లా స్థాయి 3వ రెజ్లింగ్ పోటీలు ఘనంగా ముగిసాయి. జిల్లా సెక్రటరీ పి కాశీ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగా సీతారాములు పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడాకారులకు భవిష్యత్తు ఉందని విద్యార్థి చదువుకుంటూనే క్రీడల్లో రాణించాలని ఆయన కోరారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో సత్తా చాటి జిల్లా పేరు నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మోతి, జిల్లా రెజ్లింగ్ ఉపాధ్యక్షులు ఐ ఆదినారాయణ, పిడబ్ల్యాలు, పిఈటి లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

**-ఏడాదిలోపే అంతర్గత రోడ్ల నిర్మాణాలు పూర్తిచేసేందుకు కృషి.**

**-ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పైసా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేస్తాం**

**-కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.**

**పాల్వంచలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తాను అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోనీ కెసిఆర్ నగర్, జ్యోతి నగర్, పాత పాల్వంచ, గొల్లగూడెం, సీతరమపట్నం, కరకవగు, పేట చెరువు, తెలంగాణ నగర్, రాహుల్ గాందీ నగర్, ఇందిర కాలనీ లలో సీసీ రోడలు, డ్రైన్ లు పనులను ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఏడాదిలోపే అంతర్గత రోడ్ల నిర్మాణాలు పూర్తిచేసేందుకు కృషి చేస్తాను అని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పైసా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేస్తూ నియోజకవర్గంనీ మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గంలో చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన కోసం కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ, సాంకేతిక ఇబ్బందులను అధిగమించి కొత్తగూడెం నియోజకవర్గ సమగ్రాభివృద్ధి వైపు అడుగులు వేద్దామని, తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలోని నియూజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, గతం కంటే మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో నిధులు రాబట్టేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని అన్నారు. అందరి సహకారంతో అభివృద్ధి చేసుకున్నామని, మరింత అభివృద్ధి సాదించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి, వార్డుకు కనీస మౌలిక వసతులు కల్పించడంతోపాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా , మున్సిపల్ కమిషనర్ స్వామి, తాసిల్దార్ నాగరాజు, సిడిపిఓ, మున్సిపల్ డిఈ , ఏఈ, ఎలక్ట్రికల్ ఏఈ, మిషన్ భగీరథ డిఈ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, సిపిఐ, కాంగ్రెస్, టిడిపి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో వైభవంగా మొదటి వార్షికోత్సవం పూజలు

**-పూజల్లో పాల్గొన్న డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ రాష్ట్రంలోనే పేరొందిన అయ్యప్ప దేవాలయంగా కీర్తింపబడుతున్న పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట జరిగి సంవత్సరం అయినా సందర్భంగా మొదటి వార్షికోత్సవ ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. సోమవారం దేవాలయంలో ప్రధాన పూజారి మాధవన్ నంబుద్రి, పూజారి బృందావనం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. గణపతి హెూమం, మహాభిషేకం, అలంకరణ వంటి పూజలు చేసారు. ఈ సందంర్భంగా భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఈ ప్రత్యేక పూజల్లో డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార కమిటీ అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే, ఆలయ కమిటీ సభ్యులు కనగాల రాంబాబు, మిరియాల కమలాకర్, శంకర్ మని, వేమా రెడ్డి, ముత్యాల నాగేందర్, బి ఎన్ చారి, ఎన్ పి చారి, రెడ్డి, ప్రసాద్, కందుకూరి రాము, దామెర్ల రాంబాబు, లింగయ్య, రాము, పులి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

